
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

మంగళవారం 29, ఆగస్టు 2017, పేజీలు 20

ఉద్యమం..
ఉద్ధృతం



- నీటి విషయంలో న్యాయం చేయకపోతే ఒక్కసీటూ రాదు : జైపాల్‌రెడ్డి
- కేసీఆర్ ఖబడ్దార్... మా నీళ్లు మాకే కావాలి : మాజీ మంత్రి డి.కె.అరుణ
- పాలమూరు వాటా కోసం పోరాడతాం : హరగోపాల్
- ఎకరాకు 20లక్షలు ఇవ్వాలి : టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లురవి
- పాలమూరు జలాలను తరలిస్తే మరో ఉద్యమం : టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి
- సిద్దిపేటకు వెళ్లాల్సిందే : యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌లో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

నీళ్ల కోసం, నిధుల కోసం అన్న నినాదంతో టీ జేఏసీ, పాలమూరు అధ్యయన వేదిక, బీజేపీయేతర ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా సోమవారం విస్తృతంగా ధర్నాలు నిర్వహించారు. నీటి కోసం ఉద్యమాన్ని ఉధృతం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకే సంమృద్ధిగా సాగు నీటిని అందించిన తర్వాతే ఇతర జిల్లాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాన్ని పునరావృతం కానివ్వొద్దని డిమాండ్‌చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకుండా సాగునీటి ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తామని, పాలమూరుకు న్యాయం చేయని ప్రభుత్వాలు మనలేవని వారు హెచ్చరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మహబూబ్‌నగర్‌లో జరిగిన ధర్నాలో కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ముఖ్యమంత్రులు ప్రతిపక్షాల మాటకు విలువ ఇస్తారని, కానీ, ప్రతిపక్షాలను పరిగణనలోకి తీసుకోని ముఖ్యమంత్రి ఒక్క కేసీఆరేనని విమర్శించారు. పీసీసీ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ పాలమూరుకు గండి కొట్టి నల్గొండకు నీళ్లిస్తామంటే సహించబోమన్నారు. కల్వకుర్తిలో జరిగిన మహాధర్నాలో శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడారు. జడ్చర్లలో జరిగిన ధర్నాలో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తక్కువ నష్టం, అధిక ప్రయోజనాలు ఉండే విధంగా ప్రాజెక్ట్‌లను నిర్మించాలని డిమాండ్ చేశారు. జడ్చర్లలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ నిర్వాసితులకు ఎకరాకు రూ. 20లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వనపర్తిలో జరిగిన ధర్నాలో ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ మన నీళ్లు మన నిర్వాసితుల కోసం మరో ఉద్యమం చేద్దామన్నారు. ఉమ్మడి జిల్లాకు కృష్ణా నీటి వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. గద్వాల, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర తదితర ప్రాంతాల్లో కూడా ధర్నాలు జరిగాయి.

3



నారాయణపేటలో జరిగిన ర్యాలీ

కృష్ణా జలాల్లో పాలమూరుకు రావాల్సిన

ప్రతి చుక్కనీటినీ వినియోగిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ జితేందర్‌రెడ్డి

- కేసులతో అభివృద్ధిని అడ్డుకోవద్దు
- దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ
- రైతుల సంక్షేమానికి పెట్టుబడి ప్రోత్సాహం, సమన్వయ సమితులు
- మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డి

7

పదిపై ప్రత్యేక ప్రణాళిక

- వందశాతం ఫలితాల సాధనకు విద్యా శాఖ కసరత్తు
- ప్రతి టీచర్‌కు పదిమంది విద్యార్థుల దత్తత
- వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేకదృష్టి

పదో తరగతి ఫలితాల్లో వందశాతం సాధనే ధ్యేయంగా అధికార యంత్రాంగం అడుగులేస్తోంది. స్వయంగా కలెక్టర్ చొరవ తీసుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేకాధికారులు, గురుకులాల ప్రిన్సిపాల్స్‌తో సమేకమవుతూ ముందుకు సాగాలని డీఈఓకు దిశానిర్దేశం చేయడంతో లక్ష్యసాధనకు అవిరళ కృషి సాగుతోంది.

7

గాజులపేటలో 20 మందికి అస్వస్థత

- జనరల్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులు

మెయిన్‌లో..

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నూతన టెక్నాలజీతో నేరాల అదుపు

ఎస్సై శ్రీనివాసులు



భూత్పూర్ : నూతన టెక్నాలజీ ద్వారా నేరాలను అదుపులో పెట్టడానికి అన్ని రకాల ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని, అదే విధంగా గ్రామీణ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి సిబ్బంది, ప్రజల సహకారంతో ముందుకు వెళ్ళాలనే ఆలోచనతో ఒక ప్రణాళిక తయారు చేయడం జరుగుతందని ఎస్సై శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

పోలీస్‌స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తున్నారు?

గ్రామాలల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కారం అయ్యే విధంగా ప్రజలు, గ్రామపెద్దలు కలిసి నిర్ణయించుకోవాలి. ధనికులైనా, పేద వారైనా అందరికీ సమాన న్యాయం కల్పించడమే మా ముఖ్య లక్ష్యం.

మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఏవిధంగా నివారిస్తారు?

ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి వాహనదారులకు, ప్రజలందరికీ అవగాహన కల్పించడానికి ఒక ప్రణాళిక తయారు చేశాము.

క్రైమ్ రేటును ఏ విధంగా అదుపులో ఉంచుతున్నారు.?

క్రైమ్ రేటును నివారించేందుకు ప్రభుత్వం, పోలీస్‌శాఖ గ్రామీణ పోలీస్ వ్యవస్థను వెలుగులోకి తీసుకువచ్చాము. దీని ద్వారా చాలా వరకు గ్రామాలలో జరిగే సమస్యలను అక్కడే ప్రజల సమక్షంలో పరిష్కారం అవుతాయి.

జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశాము. సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం.

చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా ?

నేరాలు తగ్గాలంటే ముందుగా చట్టాలపై అందరికీ అవగాహన అవసరం. పోలీస్, న్యాయశాఖ ఆధ్వర్యంలో చాలా చోట్ల చట్టాలపై న్యాయమూర్తుల చేత అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా గ్రామ పోలీస్ ద్వారా నేరాలను అదుపులో పెట్టడానికి పోలీస్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము.

బెల్టుషాపులను ఏ విధంగా అదుపులో పెట్టాలని నిర్ణయించుకున్నారు ?

గ్రామాలలో బెల్టుషాపులు ఎక్కువగా పెరిగిపోయి మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నవారు ఎక్కువగా ఉన్నారు. ఈ విషయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం. బెల్టుషాపులను నివారించడంలో ఎక్సైజ్‌శాఖ చర్యలు తీసుకోవాలి. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం గణేష్ ఉత్సవాలు ఉన్నందున బెల్టుషాపులను మూయిస్తున్నాం.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మొగులయ్య



కోయిలకొండ రూరల్: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మొగులయ్య అన్నారు. ప్రపంచ బ్యాంకు ఆదేశిత నూతన ఆర్థిక విధానాల అమలులో భాగంగా 2004 జనవరి 1 నుంచి కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టి పింఛన్ నిధులను షేర్‌మార్కెట్‌కు తరలించిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1న అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అందరి కంటే ముందుగా ఏకపక్షంగా పాత పెన్షన్ విధానం రద్దు చేసి 663, 664, 665 జీవోల ద్వారా సీపీఎస్ విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. రాష్ట్రంలో 1,20,000 మంది ఉపాధ్యాయ ఉద్యోగుల కుటుంబాల భద్రత అగమ్యగోచరం చేస్తూ ఆందోళనకు గురిచేస్తుందన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులు కోరుతున్నారు.

యువకులే పాలకులు

- పాలకులుగా నవాబ్‌పేట యువతరం
- ప్రజాసేవే లక్ష్యమంటున్న యువనేతలు



మంత్రులు కేటీఆర్, లక్ష్మారెడ్డితో ఎంపీపీ శ్రీ నివాస్

నవాబ్‌పేట: నవాబ్‌పేట మండలంలో మూడు పదుల వయసు దాటని సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ప్రజాప్రతినిధులుగా నిలిచారు. పది మందికి సేవ చేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. మండలంలోని సగం గ్రామాల్లో యువ ప్రజాప్రతినిధులే హవా సాగిసున్నారు. తమ కంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంటున్నారు. మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలుఉండగా కాకర్‌జాల, లోకిరేవు, పోమాల్, రుద్రారం, కారుకొండ, సిద్దోటం, తీగలపల్లి, కాకర్లపాడు, తదితర గ్రామాల్లో యువ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్నారు. ఇది ఇలా ఉండగా నవాబ్‌పేట మండల ఎంపీపీగా కొనసాగుతున్న శ్రీనివాస్ మూడు పదుల వయసు దాటక ముందే ఉమ్మడి జిల్లాలో అతి చిన్న వయస్కుడు కలిగి ఉన్న ఎంపీపీగా రికార్డు సృష్టించాడు. 24 ఏళ్ళకే ఎంపీపీ పదవి కైవసం చేసుకున్నాడు. అలాగే మండలంలో సుమారు 400లకు పైగా వార్డు స్థానాలు ఉండగా ఇందులో సగం యువకులే వార్డు మెంబర్లు. ఎక్కడ చూసినా యువత కీలకపాత్ర పోషిస్తుంది.

తండ్రి బాటలో తనయుడు

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు అప్పట్లో 1996లో తొలిసారిగా లింగంపల్లి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఎంపీపీ శ్రీనివాస్, తండ్రి ఆలోచనలను, ఆశయాలను ఆదర్శంగా తీసుకొని 2014 ఎన్నికల్లో అధికార పార్టీ టీఆర్ఎస్ తరపున లింగంపల్లి ఎంపీటీసీగా గెలుపొందారు. ప్రస్తుతం నవాబ్‌పేట ఎంపీపీగా కొనసాగుతున్నాడు. మూడేళ్ళ పాలనలో ఎంపీపీ శ్రీనివాస్ ప్రభుత్వ పథకాలను యువతకు చేరవేస్తూ ప్రతి ఒక్కరు ముందుకు రావాలని యువతకు సూచిస్తున్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం



మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో స్థానిక గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసున్నా. గ్రామంలో ఎలాంటి వసతులు లేకపోవడంతో సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నా.

సర్పంచ్ లక్ష్మికృష్ణగౌడ్

సర్పంచ్ గా ఎన్నుకోవడం నా అదృష్టం



కాకర్‌జాల్ గ్రామంలో ముస్లీంలు, దళితులు, గిరిజనులు, బీసీలు అధికంగా ఉన్న ఈ గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికవడం సంతోషంగా ఉంది. ప్రజలు తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా నన్ను గెలిపించారు. స్థానిక ప్రజలు తనను యువకుడనే నమ్మకంతో సర్పంచ్ గా అవకాశం కల్పించారు.

అబ్దుల్‌అలీ, కాకర్‌జాల సర్పంచ్

ప్రజలకు సేవచేసే అవకాశం వచ్చింది



చిన్న వయసులో ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించి సేవ చేసే అవకాశాన్ని లింగంపల్లి, కాకర్‌జాల్, దేపల్లి, గ్రామాల ప్రజలు అవకాశం కల్పించారు. మంత్రి లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహులు, ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఎంపీపీగా కొనసాగుతున్నా.

ఎంపీపీ శ్రీనివాస్

తెలంగాణ ప్రభుత్వంలో కళలకు గుర్తింపు





జానపద జాతర ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, పాటలు పాడుతున్న కళాకారులు



పోతరాజు విన్యాసం

రాజేంద్రనగర్/ మహబూబ్‌నగర్‌టౌన్ : తెలంగాణ ప్రభుత్వం కళలను గుర్తిస్తూ పెద్దపీట వేయడం జరుగుతుందని ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్‌లో జానపద జాతర 2017 నిర్వహించారు. అంతకుముందు జిల్లా పరిషత్ నుంచి కళాకారులు వివిధ రకాల వేషధారణలతో ర్యాలీనిర్వహించగా ర్యాలీని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. టౌన్ హాల్‌లో కళాకారులు నిర్వహించిన కార్యక్రమాలు ఆద్యాంతం ఆకట్టుకున్నాయి. కుర్వడోలు, కోళాటం, అడుగుల భజన, లంబాడి, డప్పుడ్యాన్స్, బోనాలు, యక్ష గానం, జమిడికే వంటి జానపద కళరూపాలను ప్రదర్శించారు. పెద్దఎత్తున తరలివచ్చిన కళాకారులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న కళలకు ప్రాచుర్యం కల్పించేందుకే ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు.



జ్ఞాపికను అందజేస్తున్న ఎంపీ జితేందర్‌రెడ్డి

ఉద్యమం ఉధృతం

సాగునీరు, భూ నిర్వాసితుల విషయంలో పాలమూరుకు న్యాయం చేయాలని బీజేపేతర అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు.. సోమవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన మహాధర్నాల్లో వారు రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.. ఈ విషయంలో పాలకులు స్పందించకపోతే మరో ఉద్యమం చేయడానికైనా సిద్ధమని అఖిలపక్షం నేతలు హెచ్చరించారు..

- నీటి విషయంలో న్యాయం చేయకపోతే ఒక్కసీటూ రాదు : కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి
- పాలమూరు వాటా కోసం పోరాడతాం : హరగోపాల్
- సిద్దిపేటకు వెళ్లాల్సిందే : యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మహాధర్నాలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్, గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ, ఇంటి పార్టీ అధ్యక్షుడు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్ పీ వెంకటేష్

మహబూబ్‌నగర్ : నీటి విషయంలో న్యాయం చేయకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలమూరు ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ సీట్లలో ఒక్కటి కూడా టీఆర్ఎస్ గెలవలేదని కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి అన్నారు. నీళ్లు, నిర్వాసితుల కోసం తెలంగాణ ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రతిపక్షాలు మహాధర్నాలు నిర్వహించాయి. పాలమూరులో నిర్వహించిన ధర్నాకు జైపాల్‌రెడ్డితో పాటు గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ, ప్రొఫెసర్ హరగోపాల్, ఇంటి పార్టీ అధ్యక్షుడు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్ పీ వెంకటేశ్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, న్యూడెమోక్రసీ, టీఎఫ్‌టీయూ నాయకులు కృష్ణ, ఎస్ఎం ఖలీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు ఎంపీగా ఉన్నపుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా సీఎం అయ్యాక ఈ జిల్లాపై కేసీఆర్ దృష్టి పెట్టకపోడం దురదృష్టకరమన్నారు. ఎప్పుడు లక్షల కోట్ల గురించి మాట్లాడతారని, వెయ్యి కోట్లు పెండింగ్ ప్రాజెక్టలకు ఖర్చు చేసుంటే 2లక్షల ఎకరాలకు నీరందేదన్నారు. నీటి కేటాయింపుల విషయంలో జిల్లాలోని మంత్రులతో పాటు అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి ఏకాభిప్రాయంతో సీఎంకు లేఖ రాసినా స్పందించలేదన్నారు. సొంత పార్టీ నేతలకే విలువ ఇవ్వలేదన్నారు. భూ నిర్వాసితులకు 213 భూసేకరణ చట్టం ప్రకారం నాలుగు రెట్ల ధర ఇవ్వాలని, పాలమూరులో ఒక రేటు, మెదక్‌లో ఓ రేటు ఇవ్వడం దుర్మార్గమన్నారు.

● డీకే అరుణ మాట్లాడుతూ ప్రాజెక్టుల డిజైన్ల మార్పు రైతుల కోసం కాదని, కేసీఆర్ ఖజానా నింపుకోవడానికేనని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల నియోజకవర్గాలో తప్పా ఎక్కడా అభివృద్ధి కావడం లేదన్నారు.

● హరగోపాల్ మాట్లాడుతూ పాలమూరుకు న్యాయ పరమైన నీటి వాటా వచ్చేవరకు పోరాడుతామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకున్న తప్పుడు నిర్ణయాలే ఇప్పుడూ తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

● యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నీటి విషయంలో న్యాయం చేయకుంటే పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో ఒక్క సీటూ గెలవరని, సచివాలయం వదిలి మళ్లీ సిద్దిపేటకు వెళ్లాల్సిందేనని ఎద్దేవా చేశారు. పాలమూరుకు అన్యాయం చేస్తే ఎవరూ బతికి బట్టకట్టలేదని యెన్నం గుర్తు చేశారు. అనంతరం ఒబేదుల్లా కొత్వాల్, ఎన్ పీ వెంకటేశ్, రామకృష్ణ, కృష్ణ, ఎస్ఎం ఖలీల్ మాట్లాడారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయకపోతే ఉద్యమిస్తామన్నారు. అలాగే కలెక్టరేట్‌ను మార్చే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో అంబదాస్, హనీఫ్ అహ్మద్, కె.వామన్ కుమార్, బాబుల్‌రెడ్డి, రవికిషన్ రెడ్డి, వినోద్, కె.వెంకట్, నర్సింహ ఉన్నారు.

పాలమూరు జలాలను తరలిస్తే మరో ఉద్యమం

● **టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి**

మక్తల్ : పాలమూరు నీటి జలాలను తరలిస్తే మరో ఉద్యమం చేపడ్తామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అన్నారు. సాగునీరు, నిర్వాసితుల సమస్యలపై స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. పాలమూరు ఎత్తిపోతల ద్వారా రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు నీటిని తరలించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. జిల్లాకు రావాల్సిన నీటి వాటాను ఒక్క బొట్టును కూడా వదులుకునేది లేదన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని రెండు విడతలుగా చేపట్టాలని డిమాండ్ చేశారు. జూరాలను 17.84 టీఎంసీ సామార్థ్యంతో నిర్మిస్తే ప్రభుత్వాల వైఫల్యంతో కేవలం 6టీఎంసీలను మాత్రమే వినియోగించుకుంటున్నామని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు పార్టీలకతీతంగా స్పందించి 69 జీఓ ప్రకారం పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాషా, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా, జడ్పీటీసీ వాకిటి శ్రీహరి, ప్రజా సంఘాల నాయకులు నర్సిములు, చంద్రశేఖర్, పోలప్ప, భగవంతు, కిరణ్, సలీం, టీడీపీ నాయకులు చంద్రకాంత్ గౌడ్, తాయప్ప, జేఏసీ నేత పరందాములు తదితరులు ప్రసంగించారు.



ధర్నాలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తకోట దయాకర్‌రెడ్డి

'పాలమూరుపై చిన్నచూపు తగదు'

దేవరకద్ర : పాలమూరు జిల్లాపై చిన్నచూపు తగదని గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. స్థానికంగా నిర్వహించిన ధర్నాలో ఆమె మాట్లాడారు. పాలమూరు ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన రైతులకు భూమి, ఇళ్లు నిర్మించి ప్రతి ఇంటికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఒక్కటి కూడ నెరవేర్చలేదన్నారు. పాలమూరు జిల్లాను 6 ముక్కలుగా చేసి చిచ్చులు పెట్టి అభివృద్ధిని కుంటు పడేశారన్నారు. జిల్లాలో చేతకాని మంత్రులు ఉండడం వల్లే ప్రాజెక్టులు పూర్తి కావడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద ఉన్న 12వేల ఎకరాలకే నీటిని ఇవ్వలేకపోతున్నారని, 20వేల ఎకరాలకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది మధుసూదన్ రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మీకాంత్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు రాందాస్, ఆది హన్మంతురెడ్డి, అరవింద్‌కుమార్‌రెడ్డి, అంజనేయులు, నాగరాజు, ఎక్బాల్‌పాష, గోవర్ధన్, రంగయ్యగౌడ్, శేఖర్, రాజమూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఎకరాకు రూ.20లక్షలివ్వాలి

● **టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి డిమాండ్**



మాట్లాడుతున్న మల్లు రవి

జడ్చర్ల : మండలంలోని ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపు నిర్వాసితులకు ఎకరాకు రూ.15లక్షల నుంచి రూ.20లక్షల పరిహారం ఇవ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లు రవి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో ఆయనతో పాటు కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టాల్సిందేనని, అదే సమయంలో భూసేకరణ అంశంలో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల భూములను బలవంతంగా తీసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఒక్కో చోట ఒక్కో విధమైన పరిహారం అందిస్తారా అని ప్రశ్నించారు. మల్లన్నసాగర్, గజ్వేల్‌లలో ఎంత పరిహారం ఇచ్చారో ఉదండాపూర్ నిర్వాసితులకు అంతే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వల్లూరు సర్పంచ్ విజయలక్ష్మి, అఖిలపక్షం నేతలు రాంప్రసాద్, నిత్యానందం, రేణుక, లత, అశోక్‌యాదవ్, కరాటే శ్రీను, శ్రీనివాసులు, సునీల్ సాంక్ల, దీప్లానాయక్, జగన్, ఆల్వాల్‌రెడ్డి, కరకల కృష్ణారెడ్డి, కొంగళి శ్రీకాంత్‌తో పాటు నిర్వాసితులు ఉన్నారు.

తోపులాట, కానిస్టేబుల్‌పై దాడి..

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కొద్దిపాటి ఉద్రిక్తత నెలకొంది. తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లేందుకు అఖిలపక్షం నాయకులు గేటును తోస్తూ ముందుకు వెళ్లడం, అదే సందర్భంలో అధికార పార్టీకి చెందిన నాయకులతో పాటు వచ్చిన వల్లూరు, ఉదండాపూర్ గ్రామాల మరో వర్గం రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసి, అక్కడే నిలబడ్డారు. ఓ వర్గం వారిని పంపిస్తూనే, మరో వర్గం వారికి తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసేందుకు సీఐ గంగాధర్ చర్యలు చేపట్టారు. కాగా ఈ సందర్భంలో పోలీసులు, అఖిలపక్షం నాయకుల తోపులాడుకున్నారు. ఇదే సందర్భంలో మఫ్టీలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జాకీర్‌పై అఖిలపక్షం నేతలతో పాటు రైతులు దాడికి పాల్పడ్డారు.

జూరాల నుంచి సాగునీటిని అందించాలి

● **మహాధర్నాలో గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ**

నారాయణపేట టౌన్ : జూరాల నీటితో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రాంతాలకు నీటిని అందించవచ్చని గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో నిర్వహించిన మహాధర్నాలో ఆమె మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా భవిష్యత్ కోసం కలిసి కట్టుగా కదలాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం నుంచి నీటిని తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే ముందుగా జూరాల ప్రాజెక్టు నిండిన తర్వాతనే శ్రీశైలానికి నీరు వెళ్తుందన్నారు. అంత దూరం నీరు వెళ్లకముందే జూరాల నుంచే ఈ ప్రాంతానికి నీరు ఇవ్వొచ్చన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును రెండుగా విడగొట్టి ఫేజ్-1గా జూరాలను, ఫేజ్-2గా శ్రీశైలం ద్వారా కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి అనుసంధానం చేస్తే నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, వనపర్తి, జడ్చర్ల, షాద్‌నగర్ ప్రాంతాలకు నీటిని అందించాలన్నారు. ముంపునకు గురయ్యే రైతులు కోర్టును ఆశ్రయిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ వాళ్లు కోర్టులో కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. అబద్ధాలు మాట్లాడుతూ అణువణువున ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సరాఫ్ కృష్ణ, నర్సింహారెడ్డి, ఓంప్రకాష్, గోపాల్‌యాదవ్, బి.రాము, కాశీనాథ్, గోపాల్, బల్‌రాం, అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, శశికాంత్, సుభాష్, సత్య రఘుపాల్, నర్సిములుగౌడ్, గులాం మైనోద్దిన్ చాంద్, వెంకట్రాములుగౌడ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మహబూబ్‌నగర్
4
మంగళవారం 29 ఆగస్టు 2017
మహబూబ్‌నగర్ రూరల్ | హన్వాడ | గండీడ్

గోదాం స్థలాన్ని సేకరించాలని ఆదేశించిన ఎమ్మెల్యే

హన్వాడ: మండల కేంద్రమైన హన్వాడలో గోదాం నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, వెంటనే నిర్మాణం చేపట్టేలా అధికారులు స్థలాన్ని సేకరించాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండలానికి వచ్చిన ఎమ్మెల్యే గోదాం నిర్మాణంపై అధికారులతో, నాయకులతో మాట్లాడారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

మండలంలో మోస్తరు వర్షం


కురుస్తున్న వర్షం

హన్వాడ: మండలంలో సోమవారం ఓ మోస్తారు వర్షం కురిసింది. వర్షం కురవడంపై మండలంలోని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. హోమాలు నిర్వహించడం వల్లే భారీ వర్షం కురిసిందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షం ఇలాగే కురిస్తే చెరువుల్లోకి భారీగా నీరు చేరే పరిస్థితి ఏర్పడనుంది.

టీడీపీ సంబురాలు

హన్వాడ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీలో గెలుపొందడం పట్ల సోమవారం హన్వాడలో ఆ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. తెలంగాణలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని నాయకులు ఎంకన్న, కాశీం, వెంకటయ్య, కలీమ్‌తో పాటు పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి


టేకు వేర్లను పంపిణీచేస్తున్న నంచర్ల ఉప సర్పంచ్

గండీడ్: రైతులు ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని నంచర్ల ఉపసర్పంచ్ ఎం.డి.సలీమ్, ఏఈఓ సత్తార్‌లు అన్నారు. సోమవారం గండీడ్ మండలంలోని నంచర్ల గేటు వ్యవసాయశాఖ కార్యాలయం ముందు రైతులకు టేకు వేర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న టేకువేర్లను పంటపొలాల్లో నాటుకున్నట్లైతే అవి త్వరితగతిన అభివృద్ధి చెందుతాయన్నారు. భవిష్యత్తు రంగంలో వీటితో ఆదాయాన్ని కూడా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆంజనేయులు, రైతులు సత్తయ్య, వెంకటయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి


సీఎండీ రఘుమారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న టీఆర్ఎస్ నాయకులు

గండీడ్ : జిల్లా కేంద్రంలోనే గండీడ్ మండలానికి చెందిన విద్యుత్ శాఖ ఏడీ, డీఈ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల టీఆర్ఎస్ నాయకులు సోమవారం హైద్రాబాద్‌లో విద్యుత్ శాఖ సీఎండీ రఘుమారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా మండలానికి సంబంధించిన విద్యుత్ కార్యాలయాలు నారాయణపేటలో ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దీనికి సంబంధించిన నివేదికను గతంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి అందించామన్నారు. వారం రోజుల్లో కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, పరిగి మార్కెట్‌వైస్‌ఛైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, మండల యూత్ పార్టీ అధ్యక్షుడు జోగు కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

ప్రతి చెరువుకు సాగునీరందిస్తాం

హన్వాడ : కాల్వల ద్వారా ప్రతి చెరువుకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉదండపూర్‌కు నీరు వస్తే అక్కడి నుంచి హన్వాడ మండలంలోని ప్రతిచెరువుకు కాల్వ ద్వారా నీరును తీసుకొస్తానన్నారు. ప్రతి ఎకరా సస్యశ్యామలంగా పంటలు పండేలా చర్యలు తీసుకుంటున్నామని అందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమం కోసం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, వృద్ధాప్య ఆసరా పింఛన్లు, రైతు రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమిలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా 52 మందికి రూ.51వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ వెంకటమ్మ, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొండ లక్ష్మయ్య, కార్యదర్శి కృష్ణయ్యగౌడ్, ఎంపీటీసీ ఆంజనేయులు, రాధ, ఎఫ్ఎస్‌సీఎస్ ఛైర్మన్ యాదయ్య, ఎంపీడీఓ నటరాజ్, తహసీల్దార్ జ్యోతి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మార్కెట్ కమిటి ఛైర్మన్ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాల్‌రాజ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాములు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు బాలయ్య, బాలాగౌడ్, పెంట్యానాయక్, శివకుమార్, హరిచందర్‌నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

రైతు సమన్వయ కమిటీలతో ఎంతో మేలు

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయనున్న రైతు సమన్వయ కమిటీలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందనిఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ అన్నారు. టీఆర్ఎస్ నాయకులతో, సర్పంచ్ లతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఈ కమిటీలు ఏర్పడనున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 1 నుంచి ఈ కమిటీలను మొదట గ్రామస్థాయిలో అందరికి అనుకూలమైన వ్యక్తులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ఈ కమిటీలే అన్నింటికి ఆధారం అవుతాయన్నారు.

ఆటోల పంపిణీ

సారాతో నష్టపోయిన బాధితులకు, సారా తయారు చేసి అమ్మే వారిని మాన్పించిన బాధితులకు ప్రభుత్వం అందించిన సబ్సిడీతో తీసుకొచ్చిన ఆటోలను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆటోను నడిపించారు.

వినాయకుడికి ఎమ్మెల్యే పూజలు

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని కోటకదిర గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నర్సింహ్మారెడ్డి, నరేందర్‌రెడ్డి, లక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


వినాయకునికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో వినాయకుడికి పూజలు

పిల్లిగుండు (హన్వాడ) : వినాయక ఉత్సవాలలో భాగంగా సోమవారం పిల్లిగుండు తాండాలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లింగంనాయక్ దంపతులు హోమం నిర్వహించారు. స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు, యువజన సంఘం సభ్యులు చందు, రమేష్‌కుమార్, రమేష్, వెంకటేష్, సాయి, శ్రీనివాసులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో అన్నదానం

కొత్తపేట గ్రామంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో గణేష్‌ల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కో కన్వీనర్ ప్రభాకర్, మండల కన్వీనర్ శ్యాం ప్రసాద్, నాయకులు వెంకటేష్, రమేష్‌తో పాటు పలువురు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

భూమిని యూనివర్సిటీకి ఇవ్వాలి

● కలెక్టర్ రొనాల్డ్‌రోస్

పాలమూరు యూనివర్సిటీ: పాలమూరు యూనివర్సిటీ భూమిని యూనివర్సిటీకి ఇచ్చేయాలని పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం అధికారులను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం పీయూ వీసీ రాజారత్నం, రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి, పీవీ నర్సింహ్మారావు,యూనివర్సిటి రిజిస్ట్రార్ కొండల్‌రెడ్డి, డీన్ వంగూరు రవీందర్‌రెడ్డితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయానికి మరికల్ 50 ఎకరాల భూమి ఇస్తామని ప్రస్తుతం యూనివర్సిటీని ఖాళీ చేయాలని అన్నారు. భూమి లేకపోవడంతో యూనివర్సిటీ భవనాలు ఎక్కడ నిర్మించుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీయూ ఓఎస్‌డీ మధుసుదన్ రెడ్డి, పశువైద్య విశ్వవిద్యాలయాలు వెటర్నరి ప్రిన్సిపాల్ వెంకటరమణ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో వినాయకుడి నిమజ్జనం

పాలమూరు: మహబూబ్‌నగర్ మండలం ఓబ్లాయిపల్లి గ్రామంలో రామకృష్ణ సేవాట్రస్టు వృద్ధాశ్రమంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని సోమవారం వృద్ధులందరూ కలిసి ఘనంగా నిమజ్జనం చేశారు. సోమవారం సాయంత్రం ఓబ్లాయిపల్లి సర్పంచ్ తో సహా వృద్ధులందరూ ఘనంగా ఊరేగింపు నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ వలకొండ ప్రభులింగం, కోశాధికారి కౌకుంట్ల బుచ్చయ్య, డాక్టర్ రమేష్ సరోడే తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

హరితహారాన్ని లక్ష్యంతో పూర్తి చేస్తాం

● ఏపీఓ హరిశ్చంద్రుడు



గండీడ్ : ప్రభుత్వ లక్ష్యం మేరకు మండలంలో హరితహారాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఏపీఓ హరిశ్చంద్రుడు పేర్కొంటున్నారు. స్థానికంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

మండలంలో ప్రస్తుతం ఎన్ని లక్షల మొక్కలు నాటించారు..?

మండలానికి 9లక్షల60వేల మొక్కలు నాటాలని టార్గెట్ ఉంది. అందులో 3లక్షల 23 వేల మొక్కలు నాటాం.

జాబ్ కార్డులు ఉన్నా పలువురికి పని కల్పించడం లేదనే ఆరోపణలున్నాయి..?

మండల వ్యాప్తంగా 13,200 జాబ్‌కార్డులకు గాను, వెయ్యి గ్రూపులు ఉన్నాయి. అందులో కార్డు ఉన్న వారందరికీ పనులు కల్పిస్తున్నాం. ఆరోపణల్లో నిజం లేదు.

కూలీలకు డబ్బులు రాకున్నా మీరు పట్టించుకోవడం లేదని ఆరోపణలపై..?

డబ్బులు రావడం లేదన్నది వాస్తవమే. నాలుగు నెలల నుంచి మండలంలో సుమారు రూ.2కోట్లకు పైగా రావాల్సి ఉంది. ఆ నివేదికలను జిల్లా అధికారులకు అందించాం. త్వరలో విడుదలవుతాయి.

మీ సిబ్బంది అవినీతికి పాలుపడుతున్నారని ఆరోపణలపై మీరేమంటారు..?

సిబ్బంది ఎక్కడైనా అవినీతికి పాల్పడినట్లు మా దృష్టికి వస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ఉన్నత అధికారులకు నివేదికలు అందిస్తాం.

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

హన్వాడ మండల కార్యదర్శుల నెంబర్లు

గుడ్డి మల్కాపూర్	9581598168
వేపూర్	9505015454
కొత్తపేట్	9441030527
సల్లోనిపల్లి	7842949108
మునిమోక్షం	9505528829
బుద్దారం	9582394810
టంకర	9581598168
పొనగట్టుపల్లి	8106750019

హలో.. Hello Andhrajyothy
ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటు న్నారా..
మాకు ఉప్పందించండి..

హన్వాడ	94411 66082
మహబూబ్‌నగర్ రూరల్	81067 53804
గండీడ్	96407 05466

సినిమా గైడ్

వెంకటరమణ: వివేకం
దేవి : ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర: జయజానకినాయక
శ్రీనివాస : అర్జున్ రెడ్డి

● ఇంటర్వ్యూ

పత్తి, కంది పంటలకు మేలు

● ఏఓ ప్రశాంత్ కుమార్‌రెడ్డి



బాలానగర్ : ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పత్తి, కంది పంటలకు మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఏఓ ప్రశాంత్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఏఏ పంటలకు మేలు జరుగునుంది.?

పత్తి, కంది, వరి ఆలస్యంగా విత్తిన మొక్కజొన్న పంటలకు మేలు జరుగుతుంది.

వర్షాలు లేక మొక్కజొన్నపూర్తిగా వరిలి పోయింది. దీనికి సంబంధించిన సమాచారం జిల్లా అధికారులకు పంపించారా.?

ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లింది. సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు పంపడం జరిగింది.

ప్రస్తుతం వర్షాలు అనుకూలంగా కురుస్తున్నాయి. రైతులకు యూరియా అందుబాటులో ఉందా.?

యూరియా కోసం అందరూ ఒకేసారి రావడంతో కొంతమేర ఇబ్బంది ఏర్పడింది. ఉన్నతాధికారుల సహకారంతో రైతులకు అవసరం మేరకు యూరియా అందించడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నాం.

ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు నష్టాలకు గురయ్యాయి. వాటి స్థానంలో రబీ సీజన్‌లో ఎలాంటి పంటలు సాగు చేసుకోవచ్చు.?

కేవలం తేమ నిలుపుకునే లోతైన నల్ల భూమిలో మాత్రమే శనగలు, కుసుమ లాంటి పంటలు సాగు చేసుకోవచ్చు. అలాగే, ఎదిగిన పంటలకు కాంప్లెక్స్ ఎరువులు వినియోగించడం తగదు. అవసరాన్ని బట్టి పొటాష్ ఎరువులు వాడాల్సి ఉంటుంది.

ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి..

భూములిస్తాం

● ఎకరాకు లక్ష, ఆర్‌ఆర్ ప్యాకేజీలో రూ.4లక్షలు పెంచాలని తహసీల్దార్‌కు వినతి



జడ్చర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వల్లూరు, ఉదండాపూర్ గ్రామస్థులు

జడ్చర్ల: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మించే ఉదండాపూర్ రిజర్వాయర్‌కు స్వచ్ఛందంగా భూములను ఇస్తామని, ఎకరాకు అదనంగా లక్ష, ప్యాకేజీలో రూ.4లక్షల పెంచాలంటూ సోమవారం తహసీల్దార్‌కు వల్లూరు, ఉదండాపూర్ గ్రామ ప్రజలు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓకు కట్టుబడి భూములు ఇవ్వడానికి ఇప్పటికే కాన్సెంట్ ఇచ్చామని పేర్కొన్నారు. ముంపు గ్రామాలను నిర్మించేందుకు స్థల సేకరణ కార్యక్రమాన్ని త్వరగా చేపట్టాలని కోరారు. అలాగే ఎకరాకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారానికి అదనంగా లక్ష రూపాయలు పెంచాలని, ఆర్‌ఆర్ ప్యాకేజీలో ఇంటికి రూ.12లక్షల54వేలకు అదనంగా మరో రూ.4లక్షలు పెంచాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో వల్లూరు, ఉదండాపూర్ గ్రామ రైతులు వెంకటయ్య, శంకరయ్య గౌడ్, వీరేశ్, రవినాయక్, హన్మంతు తదితరులు ఉన్నారు.

రైతులను బెదిరించడం సిగ్గుచేటు

● టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్



జడ్చర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాద్మి శివకుమార్

జడ్చర్ల: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మించే ఉదండాపూర్ రిజర్వాయర్‌కు స్వచ్ఛందంగా భూములు ఇస్తామంటూ తహసీల్దార్‌ను కలిసిన రైతులను భావస్వరూపంలేని పార్టీ నాయకులు బెదిరించేందుకు యత్నించడం సిగ్గుచేటని టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్ అన్నారు. జడ్చర్లలోని మంత్రి లక్ష్మారెడ్డి గృహంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణానికి తమ భూములను స్వచ్ఛందంగా ఇవ్వడానికి వల్లూరు, ఉదండాపూర్ రైతులు ముందుకు రావడం ఎంతో ఆనందకరమన్నారు. జిల్లా అభివృద్ధితో పాటు నీళ్ల రావాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా పొలాలను ఇవ్వడానికి రైతులు సిద్ధంగా ఉండడం సంతోషకరమైన అంశమన్నారు. భావస్వరూపంలేని పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, అలాంటివి మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడ్గల్‌యాదయ్య, నాయకులు రవినాయక్, ధౌర్యానాయక్, వేణుగోపాల్ తదితరులున్నారు.

'ఉన్నత చదువులకు ఇంటర్ విద్యే మూలం'

జడ్చర్లఅర్బన్: ఉన్నత చదువులకు ఇంటర్ విద్యే మూలమని డీఐఈఓ శంకర్‌నాయక్ అన్నారు. జడ్చర్ల బాలుర జూనియర్ కళాశాలను సోమవారం సందర్శించిన సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

మన గ్రోమోర్ కేంద్రంలో ఫెస్టిసైడ్స్ శాంపిల్స్ సేకరణ

జడ్చర్లఅర్బన్: పట్టణంలోని మనగ్రోమోర్ కేంద్రంలో సోమవారం ఫెస్టిసైడ్స్ శాంపిల్స్‌ను ఏఓ నిషాంత్ సేకరించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రిజిష్టర్లు, స్టాకు వివరాలను తనిఖీ చేశారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్‌శాఖ 1104 యూనియన్ సభ్యుల బైక్ ర్యాలీ

జడ్చర్లఅర్బన్: జడ్చర్ల డివిజన్ 1104 యూనియన్ ఎన్నికలలో భాగంగా సోమవారం పట్టణంలో ద్విచక్ర వాహనాలపై యూనియన్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. సెప్టెంబర్9న జరిగే ఎన్నికలను పురస్కరించుకుని పట్టణంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించినట్లు యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షుడు యాదయ్య తెలిపారు. ర్యాలీలో నాయకులు రాజేందర్, రామస్వామిగౌడ్, నిరంజన్‌యాదవ్, రవీందర్ రెడ్డి, చెన్నయ్య, హరి తదితరులున్నారు.

నిరుపేద విద్యార్థులకు టిఫిన్ బాక్సుల పంపిణీ

జడ్చర్లఅర్బన్: పట్టణంలోని దయానంద విద్యా మందిరంలో విద్యాభ్యాసం చేస్తున్న నిరుపేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తెచ్చుకోవడానికి జడ్చర్ల లయన్స్‌క్లబ్ సభ్యులు టిఫిన్ బాక్సులను ఉచితంగా పంపిణీ చేశారు. జడ్చర్ల లయన్స్‌సేవా కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధ్యక్షుడు అమరవాదివిశ్వనాథం, టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్, లయన్స్‌క్లబ్ సభ్యులు పెద్ద పెంటయ్య, డాక్టర్ రాంరెడ్డి, కృష్ణారెడ్డి, వేణుగోపాల్, పడాలజగదీశ్వర్, బాద్మిధ్రువ, హెచ్ ఎం కృష్ణయ్యలు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

జడ్చర్లఅర్బన్: మండలంలోని పెద్దఆదిరాల గ్రామ పంచాయతీలోని రామస్వామిగుట్ట తండాలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంఈఓ మంజులాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రార్థన సమయంలో పాల్గొన్న అనంతరం ఆమె ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యాప్రమాణాలు పెంచేవిధంగా, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని వారికి సూచించారు.

రైతులకు టేకు అంట్లు పంపిణీ

నవాబ్‌పేట: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు టేకు కాడ(స్టమ్స్) అందజేస్తుందని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో రైతులకు టేకు కాడలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, ఏపీఓ లత, సంజీవరెడ్డి, నర్సింహులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, పీఏలు పాల్గొన్నారు.

'పెంటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి'

నవాబ్‌పేట: మండలంలోని ఖానాపూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసి అనారోగ్యం పాలై మృతి చెందిన పెంటయ్య కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావల్సిన పరిహారం వెంటనే ఇవ్వాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఎంపీడీఓ సాయిలక్ష్మికి వినతిపత్రం అందించారు.

విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

మిడ్జిల్: మండలంలోని వల్లభూరావుపల్లి గ్రామంలో సోమవారం విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు మాధవాచారి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా వడ్ల శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులుగా నవీన్‌చారి, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌చారిలతో పాటు, పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భాస్కర్‌చారి, నవీన్, ప్రభాకర్, ఆశోక్, ఆనంద్, ఉదయ్‌కుమార్, రాజు, కృష్ణయ్య, సురేంద్ర, లోకేష్, క్రాంతికుమార్ ఉన్నారు.

రేపు మండల స్థాయి క్రీడల పోటీలు

నవాబ్‌పేట: మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాల ఆవరణలో బుధవారం ఉదయం 9 గంటలకు కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, అండర్-14, 19 బాలబాలికలకు ఆటల పోటీల్లో ఎంపిక చేస్తామని నవాబ్‌పేట జడ్పీహెచ్ ఎస్ ఫిజికల్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమతమ బోనఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో సంప్రదించాలని, వివరాలకు 9440068664ను సంప్రదించాలన్నారు.

సాంప్రదాయబద్ధంగా నిమజ్జనం నిర్వహిద్దాం

● శాంతి సమావేశంలో సీఐ గంగాధర్

జడ్చర్లఅర్బన్: జడ్చర్లలో బుధవారం నిర్వహించే వినాయక నిమజ్జన ఉత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహిద్దామని సీఐ గంగాధర్ పిలుపునిచ్చారు. జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన శాంతిసమావేశంలో ఆయన గణేశ మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నాగసాల సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, నగరపంచాయతీ కమిషనర్ సునీత, విద్యుత్‌శాఖ ఏఈ నిరంజన్‌దాస్, పంచాయతీ కార్యదర్శి సురేందర్, ఆర్‌ఐ రాఘవేందర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎడ్లశ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి సంతోషచారి, నాయకులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టొద్దు'

జడ్చర్ల: జడ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టొద్దని గ్రామపంచాయతీ ఈఓ సురేందర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా అనుమతి పొందిన విధంగానే జీ ప్లస్ 2 వరకు మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, రోడ్లు, శికంసరులు, ఖాళీ స్థలాలు, కాలువలపై ఆక్రమించి నిర్మాణాలు చేపట్టవద్దని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ చట్టం 1994, ప్రభుత్వ ఉత్తర్వుల నెం.67 ప్రకారం నోటీసు జారీ చేసి, నోటీసు జారీ చేయకుండా అట్టి కట్టడాలను తొలగిస్తామని హెచ్చరించారు.

విద్యుత్ అక్రమ వినియోగంపై విజిలెన్స్ విచారణ

జడ్చర్లఅర్బన్ : పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో విజిలెన్స్ ఏపీఎస్ అధికారులు సోమవారం విచారణ నిర్వహించారు. 5వేల పైబడిన విద్యుత్ బకాయిలు కలిగి ఉండడంతో పాటు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న సంఘటనలపై స్థానిక విద్యుత్ శాఖ అధికారులు ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు జహంగీర్, మణ్యంరాజు విచారణ నిర్వహించారు. మొత్తం 25కేసులు నమోదయ్యాయని ఏఈ నవీన్‌కుమార్ తెలిపారు.

వాల్‌పోస్టర్ విడుదల

మిడ్జిల్: సెప్టెంబర్1న సామూహిక సెలవుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం స్థానిక ఎమ్మార్వో ముందు ఎంఈవో పద్మతో కలిసి పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంతకు ముందు తహసీల్దార్ పాండునాయక్‌కు డీటీ మాధవితో పాటు, పలువురు తమకు సెలవు ప్రకటించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నర్సింహులు, ఎల్లయ్య, మోహన్‌కుమార్, కృష్ణ, సుధీర్, హన్మన్‌సింగ్, వెంకటేశ్వర్‌రెడ్డి, గీత, లక్ష్మీదేవి, విజయలక్ష్మీలతో పాటు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

జడ్చర్లలో : పెన్షన్ విద్రోహదినం పోస్టర్‌ను సోమవారం పరిషత్ కార్యాలయ ఆవరణలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో కృష్ణయ్య, బాలకృష్ణ, నర్మద, కృష్ణ, ధౌర్యానాయక్, రాజేశ్ తదితరులున్నారు.

ఎంపీడీఓకు సెలవుపత్రం అందజేత

జడ్చర్ల: సెప్టెంబర్1న సామూహిక సెలవుదినాన్ని పాటిస్తున్నామని పేర్కొంటూ సోమవారం ఎంపీడీఓ మున్నీకి గ్రామ కార్యదర్శులు వినతిపత్రం అందించారు. రాజశేఖర్, నాగరాజు, శంకర్ నాయక్, విద్యాసాగర్, రవీందర్‌రెడ్డి తదితరులు వినతిని అందించిన వారిలో ఉన్నారు.

'2019లో తెలంగాణ టీడీపీదే అధికారం'

నవాబ్‌పేట: 2019లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణాలో టీడీపీ అధికారంలోకి వస్తుందని ఇందుకు నంద్యాల ఉప ఎన్నికలే నిదర్శనమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంజయ్య, సీనియర్ నాయకుడు సత్యనారాయణ పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతయ్య, వెంకటయ్య, నర్సింహులు, గిరి తదితరులున్నారు.

రాజాపూర్‌లో : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంతో ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచు రామకృష్ణ, మిల్క్ నర్సింహులు, బాలరాజు, డబ్బ్యారాజు, ప్రశాంత్ , బాలు, యాది, అన్వర్ బేగ్, బుచ్చిబాబు, వినోద్, షాకీర్ తదితరులున్నారు.

కరుణించని వరుణుడు



ఒట్టిపోయిన తిర్మలాపూర్ చెరువు

- పెరగని భూగర్భజలాలు
- ఆందోళనలో రైతన్నలు
- భవిష్యత్‌ లో కష్టాలే

చినచింతకుంట: వరుణుడు కరుణించకపోవడంతో భూగర్భ జలాలు ఇంకి పోతున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్లో కొద్దిపాటి వర్షాలు కురువడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా, వాగులు, చెరువులు నిండేంతగా వర్షాలు కురువకపోవటంతో రైతుల్లో కొద్దిపాటి ఆందోళనకు గురి చేస్తోంది. చిన్న చింతకుంట మండలంలోని ఏదులాపూర్, నెల్లికొండి, దాసర్‌పల్లి, ముచ్చింతల, అప్పంపల్లి, ఉంద్యాల, లాల్‌కోట, నెల్లికొండి తదితర ప్రాంతాలల్లోని రైతులు ఈ సీజన్లో కంది, పత్తి, ఆముదం, చెరుకు, వరి తదితర పంటలను సాగుచేసారు. కానీ పంటలు ప్రస్తుతం ముసురు వర్షాల కారణంగా ఆశాజనకంగా ఉన్నప్పటికీ, రానున్న కాలంలో వర్షాలు కురుసి భూగర్భజలాలు పెరుగుతాయో లేదోనని రైతులను ఆందోళన చెదుతున్నాం మండలంలో ప్రధానంగా బండర్‌పల్లి నుంచి కొత్త పల్లి వరకు విస్తరించి ఉన్న ఊకచెట్టువాగు సరైన వర్షాలు కురవకపోవటంతో చుక్క నీరు లేకుండా పోయిం ది. ప్రతి సంత్సరం వర్షాలకు వాగు నిండేది. ప్రస్తుతం అందులో నీరు చేరకపోవటంతో భవిష్యత్‌ లో తాగు, సాగు నీరుకు ఇబ్బందులు ఏర్పాడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి వాగుపారితే ఏడాదిపాటు మండలంలోని దాదాపు 16 గ్రామాలకు తాగు, సాగు నీరుకు ప్రజలకు ఎలాంటి ఉండేది కాదు. కాగ, ఈ ఏడాది వరుణుడు అంతగా కరుణించకపోవటంతో రైతులు కలవరపాటుకు గురౌతున్నారు. మండలంలోని తిర్మాలాపూర్, అప్పంపల్లి, దేవుని చెరువు, ఉంద్యాల, చిన్నచింతకుం ట, మద్దూరు తదితర గ్రామాల శివారులోని చెరువులు నీరు లేక నోరెళ్ళ బెట్టాయి. గతంలో కొంత వరకు జూరాల నుంచి కోయిల్‌సాగర్ ఎత్తిపోతల ద్వారా మధ్యలో చెరువులను, వాగునూ నింపారు. గతేడాది సాగు, తాగునీరు అంతగా ఇబ్బంది కలగలేదు. కానీ ప్రస్తుతం వర్షాలు ఇలాగే మొఖం చాటేస్తే కోయిల్‌సాగర్ నీటినైనా వాగులూ, చెరువుల్లోకి నింపేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సేంద్రియ ఎరువులనే వాడాలి



బహుమతిని అందజేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి సుచరిత

దేవరకద్ర: రైతులు సేంద్రియ ఎరువులనే వాడాలని, ఉన్న దుకాణాల్లోనే ఎరువులను తీసుకోవాలని జిల్లా అగ్రికల్చర్ అధికారి సుచరిత సూచించారు. ఈసందర్బంగా సోమావారం మండలంలోని మనగ్రోమోర్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనుమతున్న దుకాణాల్లో ఎమ్మార్పి ధరలకే విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. మండలంలోని మనగ్రోమోర్ దుకాణాల్లో ఎరువులను విక్రయించిన వారికి కూపన్ల ద్వారా బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. పెద్ద చింతకుంటకు చెందిన సత్యశీలరెడ్డికి టీవీఎస్ బైక్ బహుమతిగా గెలుపొందాడు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఏడీ యశ్వంత్‌ , వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, మనగ్రోమర్‌ఏరియా ఆఫీసర్‌సురేష్, తదితరులు పాల్గొన్నారు.

టేకు మొక్కల పంపిణీకి సిద్ధం

దేవరకద్ర: మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు టేకు మొక్కలు అవసరైన వారు ఎంపీడీవో కార్యలయంలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఏపీఓభారతి తెలిపారు. 25వేల టేకు మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. కావాల్సిన వారు తీసుకుపోవాలని ఆమె అన్నారు.

పన్నుల వసూళ్లకు నిరసనగా రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

చిన్నచింతకుంట: వినాయకుడి మండపాల వద్ద ప్రభుత్వం పోలీసుల ద్వారా పన్నుల వసూళ్లు చేపిస్తోందనే ఆరోపణతో రహదారిపై బీజేపీ మండల నాయకులు సోమవారం రాస్తారోకొ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఓబీసీ మోర్చ జిల్లా అద్యక్షుడు నంబిరాజు మాట్లాడుతూ ప్రతి రోజు ఒక మండపానికి రూ. 100 చొప్పున వసూలు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయ త్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రహదారిపై గంటసేపు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్యకర్తలు స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు శ్రీకృష్ణ, బాల స్వామి, నరేందర్‌జీ, అబ్దుల్‌నబీ, జలీల్, సత్యంగౌడ్, పొర్లవెంకటేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

యువకులకు టీషర్టుల పంపిణీ

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని వందేమాతరం యూత్‌ యువకులకు సోమవారం మండల పోటోగ్రాపర్ యూనియన్‌ అద్యక్షుడు యాకోబ్ తన సొంత ఖర్చులతో టీషర్టులను అందజేసారు. యువకులకు టీషర్టులు పంపిణీ చేయటంపై యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాభివృద్ధికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న
మార్కెట్ కమిటీ చైర్మన్‌ జెట్టి నర్సింహారెడ్డి

దేవరకద్ర: మండలంలోని రేకులంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మెన్‌ జట్టి నర్సింహారెడ్డి, సర్పంచ్‌ స్వామి అన్నారు. ఆయన మాటా్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామానికి ఇప్ప టి వరకు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేశారని వారు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎవరూ అభి వృద్ధి చేయని విధంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. గ్రామా భివృద్ధిచూసి ఓర్వలేక కొంత మంది నాయ కులు చిచ్చులు పెడుతున్నారని వారు ఆరోపించారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ

మద్దిగట్ల, (భూత్పూర్): మండలంలోని మద్దిగట్ల గ్రామంలో ఉపాధి హామీ ద్వారా మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్‌ చంద్రయ్య, వైస్ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గ్రామంలో మొత్తం 128 మరుగుదొడ్లు మంజూరయ్యాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని వైస్ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి లబ్ధిదారులకు, అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్‌ నర్సింహ్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవీందర్, బీజేపీ నాయకులు రవీందర్‌రెడ్డి, మహిళాసంఘాలు ఫీల్డ్ అసిస్టెంటు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలూ ముఖ్యమే

భూత్పూర్: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని ఎంపీపీ సుకన్య పేర్కొన్నారు. సోమవారం మండలస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్‌ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రీడల్లో రాణించినట్లయితే రేపు ఉద్యోగాల్లో, ఇతర రంగాల్లో స్థిరపడవచ్చని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక ధృడత్వాన్ని కల్గిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్క రోజు జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 14, 17 సంవత్సరాలలోపు ఉన్న బాలబాలికలు కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో లోఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు 44 టీంలుగా ఏర్పడి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా విజేతలను ఎంపీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చంద్రమౌళి, ఎంఈవో హన్మంతు, జీహెచ్‌ ఎంలు వనజ, మురళికృష్ణ, బాలవర్ధన్‌ , టీఆర్‌ఎస్ నాయకులు నారాయణగౌడ్, శేఖర్‌రెడ్డి, పీడీ నాగేశ్వర్‌రావు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంటి విషయంలో జాగ్రత్త పాటించాలి

- ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ భాస్కర్

మద్దిగట్ల, (భూత్పూర్): కంటి విషయంలో జాగ్రత్త పాటించాలని ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ భాస్కర్ రోగులకు సూచించారు. సోమవారం మండలంలోని మద్దిగటలో ఎల్‌వీ. ప్రసాద్ సామాజిక కంటి పరీక్షాకేంద్రాన్ని ప్రారంభించారు. దీనికి నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కూచుకుళ్ల రామచంద్రారెడ్డి వైద్య కేంద్రం వారి సహాయంతో అదే గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ కదిరే శేఖర్‌రెడ్డి ఆర్థిక సహాయంతో రోగులకు ఉచితంగా కంటి అద్దాలు అందించారు. 128 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 75 మందికి కదిరే శేఖర్‌రెడ్డి ఉచితంగా కంటి అద్దాలను అందించారు. వీరిలో 28 మందికి కంటి ఆపరేషన్‌ కోసం తూడుకుర్తి ఉప కేంద్రానికి రెఫర్ చేశారు. 15 మందికి సోమవారమే వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. మిగిలిన పదమూడు మందిని తర్వాత నాలుగు రోజులకు కంటి శస్త్రచికిత్స నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ చంద్రయ్య, ఉపసర్పంచ్‌ నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవీందర్, వైద్యాధికారులు డాక్టర్ భాస్కర్, సరిత, సూపర్‌వైజర్ వెంకటయ్య, ఎల్‌వి. ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ అడ్మినిస్ట్రేషన్‌ అధికారి దేవిచందర్ రావు, బీజేపీ నాయకులు రవీందర్‌రెడ్డి, గ్రామస్థులు, పాల్గొన్నారు.

మినీ ఇంటర్వ్యూ

హరితహారం లక్ష్యం చేరుకోవడానికి కృషి

- జకీయా సుల్తానా ఎంపీడీవో చిన్నచింతకుంట



చిన్నంతకుంట: రాష్ట్ర ప్రభుత్వం నిరేధ్శించిన లక్ష్యాన్ని, అధికారులూ, ప్రజా ప్రతినిధులతో కలిసి పూర్తి చేసేందుకు కృషిచేస్తానని చిన్నంతకుంట ఎంపీడీవో జకీయా సుల్తానా తెలిపారు. సోమవారం ఆమె స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఈ సంవత్సరం హరితహారం కింద ఎంత లక్ష్యం పెట్టుకున్నారు?

7లక్షల 60వేల మొక్కలను నాటాలని లక్ష్యం. ప్రతి గ్రామానికి 40వేల మొక్కలను నాటాలని నిర్ణయించాం. ఇప్పటి కి 2లక్షల 70వేల మొక్కలను నాటాం. స్థల ప్రభావం, మొక్కల కొరత కూడా ఇబ్బంది కలిగిస్తున్నది.

మొక్కల సంరక్షణ ఎ లా ఉంది?

గ్రామంలో 51మందితో కలిపి ఒ క గ్రీన్‌ బ్రిగేడ్ తయారు చేసి, మొక్కలను సంరక్షించే బాధ్యత అప్పగించాం. రై తులు వారి పొలాల్లో వేసుకుని మొక్కల కు వారిదే బాధ్యత

మండలంలో ఉపాధిహామీ పనుల పరిస్థితి ఎలా ఉంది? కూలి రావటం లేదని తెలిసింది నిజమేనా?

ప్రస్తుతం ఉపాధిహామీ పనుల్లో డంపింగ్‌యార్డ్స్, గుంతలు తీయటం, హరితహారంలో మొక్కలు నాటిస్తున్నాం. కూలిలకు నెల కూలి చెల్లించాల్సి ఉంది.

మురుగుడొడ్ల లక్ష్యం ఎందుకు నెరవేరటం లేదు?

మండలంలోని మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తాం. మొదటి విడతలో అల్లీపూర్, మద్దూరు, ముచ్చింతల, గూడూరులో ఎంపికచేసాం. అక్టోబరు చివరి నాటికి గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్లను నిర్మించేందుకు కృషి చేస్తున్నాం. 1500 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. మిగతా 400 మంజూరీకి ప్రపోజల్ పంపించాం.

సినిమా గైడ్



రాఘవేంద్ర : లై

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	30	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	40	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పదిపై ప్రత్యేక ప్రణాళిక

- వందశాతం ఫలితాల సాధనకు విద్యా శాఖ కసరత్తు
- ప్రతి టీచర్‌కు పదిమంది విద్యార్థుల దత్తత
- వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేకదృష్టి



విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం: పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఇప్పటినుంచే పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి ఆ దిశగా అడుగులు వేయాలన్న కలెక్టర్ సూచన మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యాశాఖ పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ మేరకు జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్‌ఓ, గురుకుల ప్రిన్సిపాల్స్‌తో విద్యార్థుల వివరాలు సేకరిస్తోంది. తరగతిలో వెనకబడ్డ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల వారిగా ఎలాంటి బోధన అందించాలన్న విషయంపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాల్స్‌తో విద్యాశాఖ సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలిచ్చింది. తరగతిలో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి ఫలితాలు తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఎప్పటికప్పుడు పాఠశాలల్లో పది విద్యార్థుల ప్రగతి నివేదికలను డీఈఓకు అందజేయాలని ఆదేశించింది. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల మాదిదిగా పది విద్యార్థులకు ప్రతి పదిరోజులకు ఐదు వారాంతపు పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. ఆ మేరకు పాఠశాలలో పది విద్యార్థులకు ఆగష్టు రెండవ వారం నుంచి జిల్లాలోని 70 శాతంపైగా పాఠశాలల్లో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ వారాంతపు పరీక్షల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా గైడింగ్ ఇస్తున్నారు. వెనకబడ్డ విద్యార్థులపై సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టేలా ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్స్ దృష్టి సారించారు.

ప్రతి టీచర్‌కు పదిమంది విద్యార్థుల దత్తత

పదిలో 2017-18లో వందశాతం ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో విద్యాశాఖ అధికారి సూచన మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులను గ్రూప్‌లుగా చేసి ప్రతి పదిమందిని ఓ ఉపాధ్యాయుడు దత్తత తీసుకుంటున్నారు. దీంతో వారు ఏ సబ్జెక్టులో వెనుక పడ్డారో అ సబ్జెక్టులో మెరుగాగ బోధన అందించి అర్థం అయ్యే రీతిలో వివరిస్తున్నారు. ప్రధానంగా గణితం, సైన్స్, ఆంగ్లం, తెలుగు సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించారు.

వంద శాతం ఫలితాల సాధనే లక్ష్యం

కలెక్టర్ విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యనందించి మంచి ఫలితాలు తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో కలెక్టర్ ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కస్తూర్బా బాలికల విద్యాలయాలు, గురుకుల పాఠశాలల్లో కూడా మంచి ఫలితాలు తీసుకురావాలని విద్యాశాఖ అధికారికి సూచించిన విషయం తెలిసిందే. గత ఏడాదిలో కేజీబీవీలలో తక్కువ ఫలితాలు వచ్చిన ప్రత్యేక అధికారులపై వేటు వేసిన విషయం విదితమే. ఇద్దరు ఎస్‌ఓలను జిల్లా మారుమూల ప్రాంతంలోని కేజీబీవీకి బదిలి చేయగా, మరో కేజీబీవీలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయురాలిని విధులనుంచి తప్పించారు. దీన్నిదృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు, వంద శాతం ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. విద్యాశాఖ అధికారి కూడ ఎప్పటికప్పుడు పది విద్యార్థులకు ఎలాంటి బోధన అందుతుందనే విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి

పది పరీక్షలలో వంద శాతం ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాం. పది విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించాలని సూచించాం. తరగతిలో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం. గణితం, సైన్స్, ఆంగ్లంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించాం.

- సోమిరెడ్డి, డీఈఓ

సాగునీటి సమస్యను పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నరసింహారెడ్డి



మాట్లాడుతున్న నంద్యాల నరసింహారెడ్డి

పాలమూరు : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రవహిస్తున్న కృష్ణాజలాల నీటి పంపకంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకే ప్రాధాన్యమివ్వాలని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర సెమినార్‌కు ఆయన హాజరయ్యారు. భోజన విరామంలో విలేకరులతో మాట్లాడుతూ కృష్ణానది నీటిపంపకంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రంతో చర్చించాలన్నారు. కర్నాటక ప్రభుత్వం కృష్ణానదిపై అనేక ఆనకట్టలు కుడుతూనే ఉండటంతో తెలుగురాష్ట్రాలకు సాగు నీరందటం లేదని ఆవేనద వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్‌ఎల్‌ఐ)రెండుగా విభజించి అమలు చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. నిర్వాసితులకు భూమికి భూమి, ఇంటికో ఉద్యోగం కల్పించిన తర్వాతనే ప్రాజెక్ట్ పనులు చేపడుతామని చెప్పిన కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలన్నారు. భూసర్వే పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఖరీఫ్ అయిపోతున్నా రుణాలు, రుణమాఫీ, వాటి అమలు పనితీరుపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరచలేదన్నారు. రైతు ఎకరానికి రూ.20వేల ఖర్చు పెడుతుంటే ప్రభుత్వం కేవలం రూ.4వేలు ఇస్తానని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వ్యవసాయం చేయటం దండగ అన్న స్థితినుంచి పండగ స్థితికి మారుస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. మోడి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తానని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రైతులను దగాచేస్తోందన్నారు. ఎన్‌డీఏ పాలనలో ఆత్మహత్యలు 40శాతం పెరిగాయన్నారు. 162సంఘాలతో సెప్టెంబర్ 16నుంచి దేశమంతా ప్రచారజాతా చేపడుతామని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 26మండలాల్లో కరువు నెలకొందన్నారు. పంటల పరిహారం నేటికి ఇవ్వటంలేదన్నారు. పీఆర్‌ఎల్‌ఐ పథకం పేరుతో హైదరాబాద్‌కు నీళ్లు తరలించుకు పోయేందుకు కుట్రసాగుతోందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అంజిలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

- రూ.3 వేల జరిమానా

గద్వాలక్రైం : జోగుళాంబ గద్వాల జిల్లాలో హత్యాయత్నం కేసులో ముద్దాయికి 3వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి సోమవారం జీవిత ఖైదుతోపాటు రూ.3వేల జరిమానా విధించారు. 3వ అదనపు జిల్లాకోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండాపురం షఫివుల్లా కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలోని మానవపాడ్ మండలం చెన్నిపాడు గ్రామానికి చెందిన మహ్మద్‌హుస్సేన్ తాగుడుకు బానిసై, డబ్బులకొరకు భార్య అల్లెమ్మను వేధించేవాడన్నారు. 28.03.2016 భార్యను డబ్బు కొరకు వేధిస్తుండగా పెద్దకొడుకు మౌలాలి తండ్రి బాధ పడలేక అతడికి మత్తు వదలాలని ఒక గదిలో బంధించాడు. కొద్దిసేపటి తర్వాత తను బాత్ రూంకు వెళ్లాలని చెప్పడంతో చిన్న కొడుకు వచ్చి తండ్రి చెప్పేది నిజమని నమ్మి తలుపు తీయగా ఇంట్లో ఉన్న ఎరుకలి కొడవలితో ఒక్కసారిగా భార్యపై దాడిచేశాడు. తల్లిని కాపాడేందుకు వెళ్లిన పెద్ద కొడుకు మౌలాలి, కోడలు దౌలుబి, చిన్నకొడుకు చాంద్‌పాషలపై కూడా దాడిచేయడంతో తీవ్ర రక్తస్రావంతో వారు పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు అతడిపై 307, 324సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఆ కేసులో 10 మంది సాక్షులను విచారించి సోమవారం గద్వాలలోని మూడవ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్‌కుమార్ ముద్దాయి మహ్మద్‌హుస్సేన్ కు జీవిత ఖైదుతోపాటు రూ. మూడు వేల జరిమానా విధించినట్లు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండాపురం షఫివుల్లా తెలిపారు.

కృష్ణా జలాల్లో పాలమూరుకు రావాల్సిన

ప్రతి చుక్కనీటినీ వినియోగిస్తాం

- కేసులతో అభివృద్ధిని అడ్డుకోవద్దు
- దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ
- రైతుల సంక్షేమానికి పెట్టుబడి ప్రోత్సాహం, సమన్వయ సమితులు
- మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డి

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి): కృష్ణాజలాల్లో పాలమూరు జిల్లాకు రావాల్సిన ప్రతి చుక్కనీటినీ వినియోగంలోకి తెస్తామని, కృష్ణానీటిలో పాలమూరుకు ఎక్కడా అన్యాయం జరగనీయబోమని టీఆర్‌ఎస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడారు. రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొట్టవద్దని, కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకోవద్దన్నారు. అరవై ఏళ్ల పాలనలో మహబూబ్‌నగర్ జిల్లాకు ఏడు టీఎంసీల నీటిని మాత్రమే ఇచ్చారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మూడేళ్లలో దాన్ని 40టీఎంసీలకు పెంచిందని, భవిష్యత్ లో పాలమూరు జిల్లాకు 70టీఎంసీల నీటిని వినియోగంలోకి తెస్తామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎవరిసొత్తు కాదని, పాలమూరు ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచే నీటిని తీసుకుంటున్నామని అన్నారు. నార్లాపూర్ నుంచి డిండికి నీటిని తీసుకెళ్లడంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, మహబూబ్‌నగర్‌కు రావాల్సిన నీటిని తేవడంలో ఎక్కడా అన్యాయం జరగనీయమని, పాలమూరులో ప్రతి ఎకరాకు సాగునీరందించే ప్రణాళికతో సీఎం కేసీఆర్ ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన మూడేళ్లలో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా ఎదిగిందన్న విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ స్వయంగా ప్రకటించారని, 20.7శాతం ఆర్థికవృద్ధితో రాష్ట్రం అద్భుతంగా ముందుకు పోతోందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, పారిశ్రామికీకరణ, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో 75 సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ప్రజలదరికీ టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేరిందన్నారు. పాలమూరు జిల్లాకు గత పాలకుల హయాంలో 1లక్ష ఎకరాలకు మాత్రమే సాగునీరిస్తే, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గతేడాది 4.50లక్షల ఎకరాలకు నీరిచ్చామని, ఈ ఏడాది 7.50లక్షల ఎకరాలకు నీరిస్తున్నామని వెల్లడించారు. రైతులకు పెట్టుబడి భారం లేకుండా ఉండేందుకు ప్రతి ఎకరాకు ఒక్కో పంటకు రూ.4వేల చొప్పున ప్రోత్సాహకాలివ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, ఈ పథకాన్ని అమలు చేసేందుకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రైతు సమన్వయసమితులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వచ్చే నెల 1వతేదీ నుంచి 9వతేదీ వరకు ఈ సమితిల ఏర్పాటు జరుగుతుందని వెల్లడించారు. రైతులకు మద్దతు ధర లేనప్పుడు ఆదుకునేందుకు రాష్ట్రస్థాయిలో ఏర్పాటయ్యే రైతు సమన్వయసమితికి రూ.500కోట్ల మూలనిధిని అందుబాటులో ఉంచాలని నిర్ణయించారని తెలిపారు. సీఎం కేసీఆర్ వేస్తున్న బాటల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్, సీనియర్ నాయకుడు బెక్కెం జనార్ధన్ , ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోట్లకిషోర్‌రెడ్డి, ఇంతియాజ్ ఇసాక్, ఎన్ . సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా నిర్మిస్తున్న శివాలయం

మన ఆలయం

భక్తుల కోరికలు తీర్చే

వరదాంజనేయుడు

● ప్రతి సోమ, శనివారాల్లో స్వామివారికి ప్రత్యేకపూజలు
● దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయం

నాగేంద్రనగర్ (భగీరథకాలనీ): పాలమూరు పట్టణం నాగేంద్రనగర్ కాలనీ లో వెలసిన అభయ వరదాంజనేయ స్వామి భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. 1999లో పోతుల నాగిరెడ్డి, పోతుల అనంతమ్మల జ్ఞాపకార్థం వారి వారసులు పోతుల రాంరెడ్డి, పోతుల అనంతమలు ఆలయాన్ని నిర్మించారు. పట్టణ శివారు ప్రాంతమైన నాగేంద్రనగర్, భగీరథకాలనీ, శేషాద్రినగర్ కాలనీ వాసులు ప్రతి సోమ, శనివారాల్లో స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తుంటారు. పౌర్ణమి రోజున ఆలయంలో సామూహిక వ్రతాలు జరుగుతుంటాయి. పండుగలు, పర్వదినాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆంజనేయుడు మహిమగలవారని, ఆయన అనుగ్రహం ఉంటే పనులు సాఫీగా సాగుతాయని భక్తుల నమ్మకం. నాగేంద్రనగర్ అంటేనే మొదట గుర్తుకొచ్చేది అభయ వరదాంజనేయుడి ఆలయమని అంటున్నారు. మందిరం కాలనీకే ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టిందని కాలనీ ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికి ఆలయ ధర్మకర్త, రాంరెడ్డి, కాలనీప్రజలు ప్రతిశనివారం భజనలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. శివరాత్రి సమయంలో శివ దీక్ష భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేయడం, పాదయాత్ర భక్తులకు ఇక్కడ సేద తీరేందుకు నీటిసౌకర్యం, సాయంత్రం వేల అల్పహారం ఇచ్చే ఏర్పాట్లను సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటారు.



ఆంజనేయస్వామి దేవాలయం (ఇనX సెట్‌లో) అభయ వరదాంజనేయుడు

● **మహిమగల్లోడు ఆంజనేయుడు**



నాగేంద్రనగర్ కాలనీలోని ఆంజనేయుడు మహిమగల్లోడు. నేను 3 ఏళ్లుగా గుడికెళ్లి దేవున్ని కొలుస్తున్న. ప్రతి పున్నమినాడు కొబ్బరికాయకొట్టి ప్రత్యేక పూజ చేయిస్తాను. నాకుఅంత మంచి జరుగుతోంది.

– వడ్డె చంద్రయ్య, భక్తుడు, కాలనీ వాసి

● **భక్తితో కొలిచిన వారికి శుభం కలుగుతోంది**



భక్తితో కొలిచిన వారికి శుభం జరుగుతోంది. ఇక్కడి స్థలం ఎంతో పవిత్రమైనది. నవగ్రహ దర్శనంతో శనిదోషం తొలుగును. ఆలయ దర్శనంతో ఆత్మశాంతి పొందగల్గుతారు. సోమ,శనివారాల్లో భక్తులు అధికసంఖ్యలో వస్తుంటారు. స్వామి మహిమగలవాడు.

– కృష్ణచార్య జ్యోషి ఆలయపూజారి

సినిమా సమాచారం

మహబూబ్‌నగర్

తిరుమల	జయ జానకీ నాయక
బాలాజీ	అర్జునX రెడ్డి
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	లై
శ్రీకృష్ణ	జెంటిల్‌మెనX

కూరగాయల ధరలు



టమాట	40	క్యాప్సికమ్	48
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	30	దోస	20
పచ్చిమిర్చి	32	బిర్నీస్	40
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	02

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుతX అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయంపై సంబురాలు

మహబూబ్‌నగర్ టౌన్: నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై టీడీపీ నియోజకవర్గం ఇనX చార్జి ఎనX పీ వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు బాణ సంచాలను పేల్చుతూ మిఠాయి పంచుకున్నారు. టీడీపీ నేతలు సయ్యద్‌ఖానX , ఎక్బాల్ అహ్మద్, షౌకతX అలీ, బాలప్ప, గోవిందయాదవ్, పలువురు పాల్గొన్నారు.

● నంద్యాల ఉపఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమ బ్రహ్మానం దరెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధించడంపై ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

నేడు పట్టణంలో విద్యుతX కోత

పాలమూరు: జిల్లా కేంద్రంలోని పలుచోట్ల తాత్కాలికంగా విద్యుతX కోత విధిస్తున్నట్లు ఏడీఈ బి.యశోధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లాకటవర్ దగ్గర ఉన్న టీఆర్ఈలో తలెత్తిన లోపాలను సరిచేసేందుకు విద్యుతX సరఫరాను నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు. క్లాక్‌టవర్, మదీనామజీద్, భారతX టాకీస్, కుమ్మరివాడి, కిద్వాయిపేట, పాతతోట, పుట్నాలబట్టి తదితర చోట విద్యుతX సరఫరా ఉండదన్నారు.

విద్యుతX కార్మికుల పోరాటం అమోఘం: సీపీఎం

పాలమూరు: విద్యుతX కార్మిక పోరాటం అమోఘమైనదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనX లో విద్యుతX శాఖ అమరవీరులు విష్ణువర్ధనX రెడ్డి, బాలస్వామి, రామకృష్ణలకు సీపీఎం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి,రాంరెడ్డి, అరుణ చంద్రకాంతX , ఆదివిష్ణు, రమేశX , తిరుమలయ్య, రాము, సువర్ణ, స్వప్న, ధనX సింగ్, లక్ష్మయ్య, హనుమంతు, నరేందర్,అరవింద్, శివ, శ్రీను, ఎనX .కరుమూర్తి పాల్గొన్నారు.

87 గ్రామపంచాయతీల్లో స్వచ్ఛభారతX

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: జిల్లాలో గుర్తించిన 87 గ్రామ పంచాయతీల్లో ఐదు రోజులు స్వచ్ఛభారతX కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన చాంబర్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారతX పై ప్రజల్లో అవగాహన కల్పించా లని సూచించారు. అధికారులందరు తమ స్వంత పనిగా అనుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సమస్యలను పరిష్కరించాలి

● కేజీబీవీ ఉద్యోగులకు 10వ పీఆర్‌సీ ప్రకారం వేతనాలు ఇవ్వాలి
● యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య
● ధర్నాచౌక్‌లో ఎస్ఓ, ఉపాధ్యాయుల ధర్నా
● పలువురు సంఘీభావం
● కలెక్టరేట్ ఏఓకు వినతి



ఏఓకు వినతి పత్రాన్ని ఇస్తున్న సంఘం నాయకులు

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం: కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించాలని తెలంగాణ స్టేట్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషనX రాష్ట్ర కోశాధికారి ఎనX . కిష్టయ్య డిమాండ్ చేశారు. కేజీబీవీ ఎస్ఓ, ఉపాధ్యాయులు సోమవారం జిల్లాకేంద్రంలోని ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ పీఆర్‌సీ ప్రకారం ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యాశాఖలో మహిళా ఉపాధ్యాయులకు వర్తించే అకస్మిక సెలవులు,ప్రసూతి సెలవు సమయంలో వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అందరిని వెంట నే రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ, ప్రొఫెసర్ హరగోపాల్, డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, తదితరులు సంఘీభావం తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘుపాల్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షు రా లు ఉమాదేవి, వేణుగోపాల్, సలీం, జయంతి, కేజీబీవీ ప్రత్యేకాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ మినీస్టేడియం ఏర్పాటు చేయాలి’

మహబూబ్‌నగర్ క్రీడలు: చిన్నచింతకుంట మండలంలోని అల్లిపూర్‌లో మినీస్టేడియాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మనX ఎ. వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతిపత్రం అందజేశారు. అల్లిపూర్‌లో మినీ స్టే డియం, వాలీబాల్ కోర్టు, అడిటోరియం ఏర్పాటుకు సర్వే నంబర్ 156, 228లలో ఎకరా భూమి ఉచితంగా ఇవ్వనున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ సత్యవాణి తదితరులున్నారు.



కలెక్టర్‌కు వినతి ఇస్తున్న వెంకటేశ్వరెడ్డి

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804



గోడపత్రికను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

వాల్‌పోస్టర్ విడుదల

నర్వ: మండల కేంద్రంలో వచ్చేనెల 10న ఆవిష్కరించనున్న చాకలి ఐలమ్మ విగ్రహ ప్రారంభోత్సవ వాల్‌పోస్టర్‌ను సోమవారం మక్తల్‌లో ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి విడుదల చేశారు. రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కంచు విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డిలు ప్రారంభిస్తారని ఆ సంఘం అధ్యక్షుడు సంజన్న, సర్పంచ్ స్వాతి లక్ష్మీకాంత్ రెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొజ్జన్న, బాబు, నర్సిములు, లక్ష్మణ్, బుచ్చన్న తదితరులున్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో సంబురాలు

నర్వ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపు పొందడంతో నర్వలో సోమవారం టీడీపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్ర, తెలంగాణాలో టీడీపీ పాగా వేయడం ఖాయమని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావ్, శ్రీనివాస్‌రావ్, రఫీక్, కర్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి: ఎస్సై

మద్దూర్: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని దోరేపల్లిలో గణేష్ మండపానికి వెళ్లి గ్రామస్థులతో కలిసి గణేశున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వివరాలను తెలుసుకున్నారు. నిబంధనలు అతిక్రమించకుండా ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఎస్సై వెంట వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు అనిల్‌నాయక్, అనంత్ రెడ్డి తదితరులున్నారు.


సామూహిక సెలవు కోసం దరఖాస్తు

ఊట్కూర్: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1 ఖిలాపత్ దివస్‌లో భాగంగా సామూహిక సెలవులు ఇవ్వాలని కోరుతూ పంచాయతీరాజ్ ఉద్యోగులు ఎంపీడీఓ రవికుమార్‌కు వినతిని అందించారు. కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, అవినాష్, ప్రకాష్, కన్నయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'బ్లాక్ డేగా పాటించాలి'

కోస్గి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు సోమవారం ఎంఈఓ అంజలిదేవికి సామూహిక సెలవుపత్రాన్ని అందించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామర్తిరాజశేఖర్ ఆధ్వర్యంలో సెలవుపత్రాన్ని అందించారు. సెప్టెంబర్ 1న బ్లాక్‌డేగా పాటిస్తూ నిరసన దీక్షలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎస్, ఓపీఎస్ ఉపాధ్యాయులు ఉన్నారు.

జాగృతి కమిటీ మండల అధ్యక్షునిగా విజయ్‌కుమార్



నర్వ: జాగృతి కమిటీ మండల అధ్యక్షునిగా బలిజే విజయ్‌కుమార్‌ను సోమవారం స్థానికంగా ఎన్నుకున్నట్లు టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఉపాధ్యక్షునిగా చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శిగా నరేందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా అనిల్‌లు ఎన్నికయ్యారన్నారు. సమావేశంలో టీఆర్‌ఎస్‌వీ యూత్ అధ్యక్షుడు రాములుగౌడ్, ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ శేఖర్‌యాదవ్, మాజీ అధ్యక్షుడు జనార్దన్, పాండు, జనార్దన్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- బీజేపీ నాయకుల విమర్శ

మక్తల్: రాష్ట్రంలో టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఏమాత్రం జరగడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, తాలుకా ఇన్ చార్జి కుర్వహన్మంతు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కర్నెస్వామి, నాయకులు చీరాల సత్యనారాయణ, కల్లూరి నాగప్ప, రాం మాధవ్, తిరుపతిలు సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్ రూం అందిస్తామని హామీనిచ్చిన సీఎం ఇప్పటివరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడి పోయిందన్నారు.

టీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

- బీజేపీ రాష్ట్ర సంపర్క్ అభియాన్ అధ్యక్షుడు కొండయ్య
- బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న కొండయ్య

మాగనూర్: రానున్న 2019 ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీని గద్దె దించేందుకు ప్రతి కార్యకర్త ఇప్పట్నుంచే సైనికుల్లా గ్రామాల్లో పనిచేయాలని బీజేపీ రాష్ట్ర సంపర్క్ అభియాన్ అధ్యక్షుడు కొండయ్య పిలుపునిచ్చారు. సోమవారం మాగనూర్ తహసీల్ ముందు దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ చేపట్టిన మహాధర్నాకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జయానందరెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కొండయ్య పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందని, ఈ కుటుంబ సభ్యుల పాలనను సాగనంపుటకు ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేదని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయకుండా కేంద్రంపై మంత్రులు నిందలు వేస్తూ మాట్లాడడం సబబు కాదని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని, కుటుంబ పాలన వీడి ప్రతి జిల్లాను అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు ర్యాలీతో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న వారు కార్యాలయం ముందు ధర్నా అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వర్‌గుప్తాకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోమశేఖర్‌గౌడ్, కర్నెస్వామి, కల్లూరి నాగప్ప, నియోజకవర్గ ఇన్ చార్జి కుర్వఆశప్ప, చీరల సత్యనారాయణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు పల్లె మారెప్ప, ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, కనకరాజు, గొల్ల నారాయణ, నాయకులు నరేందర్‌సాగర్, కృష్ణయ్య, ఉప సర్పంచ్ రాధారమేష్‌గౌడ్, ఎంపీటీసీ వెంకటేష్, ఆయా మండలాల బీజేపీ, బీజేవైఎం శ్రేణులు పాల్గొన్నారు.

రైతులకు చెక్కుల పంపిణీ

కృష్ణ: దేవరకద్ర-కృష్ణ రైల్వేలైను నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు స్థానిక తహసీల్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి 31 మందికి చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, కళ్యాణలక్ష్మీకి సంబంధించి రూ.51 వేల చెక్కును ఎనిమిది మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజనమ్మపాటిల్, మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, వైస్ చైర్మన్ శివప్ప, జడ్పీటీసీ సరిత, సర్పంచ్ మహాదేవ్, తహసీల్దార్ యతీరాజ్, నాయకులు మౌనేష్, విజయ్‌కుమార్‌గౌడ, వీరేంద్రపాటిల్, నీలకంఠ, రామకృష్ణ, గిరీష్‌జోషి, మధుసూదన్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

మాగనూర్: మండలంలోని గుర్లాప్‌లింగంపల్లి గ్రామానికి చెందిన మారెప్పకు సీఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరైన రూ.16వేల చెక్కును ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి సోమవారం తన నివాసంలో అందించారు. కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, నర్సింహాగౌడ్, నర్సిరెడ్డి తదితరులున్నారు.



మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ :నేనే రాజు.. నేనే మంత్రి
కోస్గి
శ్రీలక్ష్మి : లై

మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ల పంపిణీ

కృష్ణ: మండలంలోని గుర్జాల్, మురహర్‌దొడ్డి గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య సిబ్బంది సోమవారం మీజెల్స్ రుబెల్లా వ్యాక్సిన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజనమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు కమలమ్మపాటిల్, అశోక్‌గౌడ్, హెచ్ ఎం వీరన్న, వీరుపాక్షి, విద్యా వలంటీర్లు, ఏఎన్ ఎం అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో : మండలంలోని పంచలింగాల గ్రామ సీఎస్ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రుబెల్లా, తట్టు వ్యాక్సిన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడ్డమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ నర్సిములు, ప్రధానోపాధ్యాయులు భీంరెడ్డి, ఉపాధ్యాయులు సృజానందకర్‌రావు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీని పరిశీలించిన కేంద్ర బృందం సభ్యుడు

ఊట్కూర్: మండలంలో విద్యార్థులకు ఇస్తున్న రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీని కేంద్ర బృందం కమిటీ సభ్యుడు శ్రీకాంత్ సోమవారం మండలంలోని అమీన్ పూర్, పగిడిమారి, వల్లంపల్లి గ్రామాల్లో పరిశీలించారు. డబ్ల్యూహెచ్ ఓ బృందం సభ్యుడిగా వ్యాక్సిన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడారు. నమోదు కార్యక్రమం రికార్డులను పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలో విజయవంతంగా నమోదు చేసినందుకు గాను సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు నరేష్‌చంద్ర, నిఖిత, ఎంపీహెచ్ ఈఓ హేంలాల్, సురేష్, ఏఎన్ ఎం, అంగన్ వాడీ, ఆయాలు పాల్గొన్నారు.



వ్యాక్సిన్ల పంపిణీ అనంతరం విద్యార్థులు, సిబ్బందితో శ్రీకాంత్

ఊట్కూర్‌లో పోలీసుల కవాతు

ఊట్కూర్: వినాయక నిమజ్జనం, బక్రీద్ పండుగల సందర్భంగా శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం సోమవారం ఊట్కూర్‌లో పోలీసులు, సీఆర్పీఎఫ్ పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా వంద మంది జవాన్లు ర్యాలీగా పోలీస్‌స్టేషన్ వరకు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

టేకు వేర్లు పంపిణీ

ఊట్కూర్: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సోమవారం రైతులకు టేకు వేర్లను పంపిణీ చేశారు. వ్యవసాయ పొలాలవద్ద వీటిని నాటుకోవడానికి గాను 22వేలు వేర్లు రాగా, వీటిని ఎంపీడీఓ రవికుమార్, ఏఓ రాజేష్‌ఖన్నాలు పంపిణీ చేశారు. వేర్లు కావల్సిన వారు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు బుక్కును తీసుకొని వ్యవసాయ కార్యక్రమంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ స్వరూపరాణి, రైతులు వెంకటేష్, రవి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి రెండు ఫిర్యాదులు

ఊట్కూర్: స్థానిక తహసీల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు ఫిర్యాదులు అందినట్లు మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ రవికుమార్, ఏపీఎం నర్సిములు, ఏఓ రాజేష్‌ఖన్నా, ఏపీఓ జయమ్మ, ఐసీడీఎస్ సీఓలు ఉషారాణి, విమలబాయి, సీఆర్పీ భీమన్న తదితరులున్నారు.

నేడు టీ-మాస్ స్టీరింగ్ కమిటీ సమావేశం

పాలమూరు: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో టీ-మాస్ స్టీరింగ్ కమిటీ సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా కన్వీనర్ బి.చంద్రకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ, మండల కమిటీ నిర్మాణం, గ్రామ కమిటీ ఏర్పాటు, తక్షణ కార్యక్రమాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సభ్యులు సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు మున్సిపల్ టౌన్ హాల్‌లో వైద్యశిబిరం

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): జిల్లాకేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో ఎస్వీఎస్ ఆస్పత్రి, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్వీఎస్ ఆస్పత్రి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధికి సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. శిభిరానికి హాజరయ్యే వారు ఖచ్చితంగా తెల్లరేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

బాలాజీనగర్‌లో రక్తదాన శిబిరం

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): పట్టణంలోని బాలాజీ నగర్‌లో అభయఆంజనేయస్వామి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం మంటపం వద్ద సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 30 మంది వరకు యువకులు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు నటరాజ్, యువజన సంఘం నాయకులు, నరేష్, రఘు, విక్కి, మల్లేష్, చారీ, రెడ్‌క్రాస్ డాక్టర్ నర్సింహులు, టెక్నీషియన్ రాజేష్, నవోదయ నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'మంజూరైన రోడ్ల పనులను వేగవంతం చేయాలి'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: ఫారెస్ట్ కన్జర్వేటర్ క్రింద మంజూ రైన రోడ్ల పనులను వేగవంతం చేయాలని రోడ్లు, భవనాల ప్రిన్సి పాల్ కార్యదర్శి సునిల్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అన్ని జిల్లాల ఫారెస్ట్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖ ఈఈలతో అడిషనల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ శోభతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ గంగారెడ్డి, పంచాయతీరాజ్, ఇంజనీయర్ తదితరులు పాల్గొన్నారు.

'పిల్లలకు టీకాలు కచ్చితంగా వేయించాలి'

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): పట్టణంలో 9నెలల నుంచి 16ఏళ్ల పిల్లలందరికి మీజిల్స్, రూబెల్లా టీకాలు ఖచ్చితంగా వేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని రాజేంద్రనగర్‌లోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలమూరు పూర్వ చైర్మన్ నటరాజ్, లిటిల్ స్కాలర్స్ పాఠశాల యాజమాన్యం జలజం సత్యనారాయణ, డీపీఎల్ ఇన్ చార్జి డా. రఫీక్, హెల్త్ ఎడ్యుకేటర్ నాగరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

'హక్కులపై అవగాహన పెంచుకోవాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: మావన హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. యాదగిరి అన్నారు. సోమవారం కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ మానవ హక్కుల అభివృద్ధి ఫోరం వ్యవస్థాపకుడు అబ్దుల్ ముక్తధీర్, సీనియర్ న్యాయవాది పుల్లయ్య, రాజనీతిశాస్త్రం విభాగధిపతి శ్రీపతినాయుడు, అవగాహ న కల్పించారు. అధ్యాపకులు డా. గీతానాయక్, డాక్టర్‌శంకర్, సుభాషిణి, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి కేసులో నిందితుడికి జైలుశిక్ష

మహబూబ్‌నగర్ లీగల్ కంట్రిబ్యూటర్: కుటుంబ తగాదాలతో ఒకరిపై హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి జి.వెంకటకృష్ణయ్య సోమవారం తీర్పు చెప్పారు. అడ్డాకుల మండలం కందూరులో నాగరాజుపై రాములు అనే వ్యక్తి 2016న కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో గాయపడిన నాగరాజు కోలుకున్నాడు. కుటుంబ తగాదాలు దృష్టిలో పెట్టుకొని రాములు దాడి చేసినట్లు ప్రాసిక్యూషన్ రుజువు చేసినట్లు జిల్లా కోర్టు పీపీ బాలగంగాధర్‌రెడ్డి తెలిపారు.

బీచుపల్లిలో నీటిని పరిశీలించిన డీఎస్పీ

రాజేంద్రనగర్: గణేష్ విగ్రహాల నిమజ్జనానికి బీచుపల్లిలో నీటిని డీఎస్పీ భాస్కర్ సోమవారం పరిశీలించారు. గద్వాల డీఎస్పీ బాలకోటి అక్కడికి చేరుకుని నిమజ్జనం కోసం చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. మహబూబ్ నగర్ పట్టణంతో పాటు జడ్చర్లకు చెందిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు బీచుపల్లికే తరలిస్తారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులకారణంగా మహబూబ్‌నగర్ చుట్టుపక్కల చెరువుల్లో నీళ్ళు లేకపోవడంతో అన్ని విగ్రహాలను అక్కడికే తరలించనున్నారు. డీఎస్పీ వెంట వీహెచ్ పీ నేతలు కూడా నీటిని పరిశీలించేందుకు బీచుపల్లికివెళ్ళారు.



నీళ్లను పరిశీలిస్తున్న డీఎస్పీ

గణనాథ నమోనమః

- ప్రత్యేక పూజల్లో ప్రముఖులు
- దర్శించుకుంటున్న భక్తులు
- మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు
- వర్షంతో సాంస్కృతి కార్యక్రమాలు వాయిదా

పట్టణంలో వినాయకచవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. విభిన్న రూపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మండపాల వద్ద యువతీ యువకులు, చిన్నారులు సందడి చేస్తున్నారు. పలు చోట్ల కలెక్టర్, ఎస్పీ పాల్గొని అన్నదానం చేశారు.

- మహబూబ్‌నగర్ టౌన్, రాజేంద్రనగర్



బీకే రెడ్డి కాలనీలోని కమాన్ వద్ద ఏర్పాటు చేసిన గణపయ్యకు పూజ చేస్తున్న చిన్నారి



భగీరథ కాలనీ యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న యువకులు



ఆంధ్రజ్యోతి మహబూబ్‌నగర్ ఎడిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద వేలంలో లడ్డు దక్కించుకున్న వి.శశిధర్‌రెడ్డి



అన్నదానం చేస్తున్న కలెక్టర్, జేసీ, ఎస్పీ



పూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్





గణపయ్య పూజల్లో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కౌన్సిలర్ కట్ట రవికిషన్ రెడ్డి

పాలమూరులో కుండపోత

- మూడుగంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వాన
- రహదారులన్నీ జలమయం
- కలెక్టరేట్ రహదారిని ముంచెత్తిన నీరు

రాజేంద్రనగర్: వర్షం కురిసింది..నేలమ్మ తల్లి పులకరించింది..చాలా రోజులుగా ఎదురుచూసిన వరణుడు ఒక్కసారి కుండపోతను కురిపించాడు. మూడు గంటలకు పైగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోగా, రహదారులు జలమయమయ్యాయి..రోడ్లపై వరద సెలయేర్లను తలపించింది.. అల్పపీడన ప్రభావంతో రెండ్రోజులుగా మోస్తారు వర్షాలు కురుస్తుండగా, సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది..సాయంత్రం 6:30 గంటలనుంచి 9:30 గంటల వరకు ఏకదాటిగా వర్షం కురుస్తూనే ఉన్నది. ఈ ఏడాది ఇదే అత్యధిక వర్షమని వాతావరణ శాక అధికారులు చెబుతున్నారు. జిల్లాకేంద్రంలో భారీ వర్షం కురవడంతో రహదారులు చెరువులను తలపించాయి. మురుగుకాలువలు పొంగిపొర్లాయి. లోతట్టుప్రాంతాలలో భారీగా వరదనీరు చేరింది..కలెక్టరేట్ వద్ద ప్రదానరహదారిపై భారీగా వరదనీరు చేరింది. షాషాబ్‌గుట్ట చౌరస్తా, పద్మావతికాలనీ ఎస్‌బీహెచ్ , వన్ టౌన్ , హనుమాన్ పుర వద్ద ప్రధాన రహదారిపై వరదనీరు రహదారులను ముంచెత్తింది. రెండుగంటల పాటు కురిసిన వర్షానికి వాహనదారులు, ముఖ్యంగా పాదచారులు తీవ్ర ఇబ్బందులనెదుర్కొన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులూ ఇబ్బంది పడ్డారు. సాయంత్రం వేళ పూజా కార్యక్రమాలు నిర్వహించే సమయానికి వర్షం పడడంతో పూజా కార్యక్రమాలకు ఆటంకం కలిగింది. పలు చోట్ల సాయంత్రం మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకోగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం కారణంగా కార్యక్రమాలను వాయిదా వేసుకున్నారు. మహబూబ్‌నగర్‌తో పాటు చట్టుపక్కల గ్రామాల్లోనూ భారీ వర్షం కురిసింది. వర్షం వల్ల భూమి తడిసి ముద్దవగా రాత్రికి కొద్దిపాటి వర్షం కురిసినా చెరువుల్లోకి నీరు చేరే అవకాశం ఉంది. మంగళవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో చెరువుల్లోకి నీరు వచ్చే అవకాశం ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



పట్టణ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

గొప్ప లక్ష్యంతో ముందుకెళ్లాలి

- కఠోర శ్రమ అవసరం
- సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య

నారాయణపేట టౌన్ : విద్యార్థులు గొప్ప జీవిత లక్ష్యం కల్గి ఉండి లక్ష్య సాధన, కఠోరశ్రమతో విద్యనభ్యసించాలని సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య అన్నారు. స్థానిక జీపీ శెట్టి ఫంక్షన్ హాల్‌లో వీరధర్మజ మాతా మాణికేశ్వరి ఎడ్యూకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం 250 మంది పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే మనిషి నిత్యజీవితంలో అధ్యాత్మిక చింతన కల్గి ఉండాలన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నిర్మాణమవుతుందని, నేటి బాలలే రేపటి పౌరులన్నారు. మన దేశంలో ఎందరో గొప్పవారు జన్మించడం వల్లనే ఇది ధర్మభూమి, వేద భూమి, కర్మభూమిగా మారిందన్నారు. ఈ ప్రాంతంలో మాతా మాణికేశ్వరి లాంటివారు జన్మించడం ఇక్కడి ప్రజల పుణ్యఫలమన్నారు. కార్యక్రమంలో పుర చైర్ పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, మురళీ మనోహార్, డా.రజితసింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఏవీ మంధార్, డా.ముకుందప్ప, బండి శివరాంరెడ్డి, వాల్వేకర్ నికేతన్, పి. నారాయణ, టి.సత్యనారాయణ తో పాటు జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రీనివాస, పి.రాంరెడ్డి, దూసా సీతారాములు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య, హాజరైన విద్యార్థులు

'విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి'

ధన్వాడ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ శశికళ, జడ్పీటీసీ కవితలు కోరారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, సంగీత, వెంకట్రాంరెడ్డి, ఇందిరమ్మ, సుదర్శన్, మల్లయ్య, రహమాన్ ఖాన్, ఉమేష్‌కుమార్, గోవర్దన్ గౌడ్, చంద్రయ్య, పటేల్ నర్సిములు, లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : స్థానిక కళాశాల మైదానంలో వ్యాయామ ఉపాధ్యాయులు, వాలీబాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను సోమవారం పీఆర్టీయూ, తపస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో వై.జనార్దన్‌రెడ్డి, గుంపు బాల్‌రాజ్, రమణ, అంజనేయులు పాల్గొన్నారు.

నంద్యాలలో గెలుపుపై టీడీపీ సంబురాలు

నారాయణపేట రూరల్ : నంద్యాలలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపొందడంపై స్థానికంగా ఆ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొంకల్ నర్సింహారెడ్డి, తిర్మలయ్య, గోపాల్‌యాదవ్, భీమయ్యగౌడ్, ఓంప్రకాశ్, వినయ్‌మిత్ర, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంపై స్థానిక ఆ పార్టీ నాయకులు అలుగుమీది భాస్కర్, వేణుగోపాల్, అజీమొద్దిన్, గోపి కృష్ణ, చాకలి గఫూర్, జయప్రకాష్‌లు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

'1న పెన్షన్ విద్రోహ దినం'

ధన్వాడ : సీపీఎస్ విధానం రద్దు, పాతపెన్షన్ విధానం పున రుద్ధరణ కోసం సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తున్నామని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్కా వెంకట్రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు జి.చంద్రారెడ్డిలు తెలిపారు. సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. పెన్షన్ పొందడం ఉద్యోగి హక్కు అని, ప్రభుత్వం దిగిరాకుంటే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

రక్త పరీక్షలపై శిక్షణ శిబిరం

మరికల్ : స్థానిక పీహెచ్ సీలో సోమవారం ఆశా, ఏఎన్ ఎంలకు 32 రకాల రక్త పరీక్షలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ పునీష్ కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్ ఓ సౌభాగ్యలక్ష్మి మాట్లాడారు. ఎంపీ జితేందర్‌రెడ్డి ప్రోత్సాహంతో ఆరోగ్య పరీక్ష యంత్రాన్ని మరికల్‌లో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ శిబిరాన్ని మూడ్రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డా.హరినాథ్, కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, ఆయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వీరబసంతు

మరికల్ : కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శెట్టి వీరబసంతును ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి సరాఫ్‌కృష్ణ తెలిపారు. సోమవారం స్థానికంగా సంబంధిత ధ్రువపత్రాన్ని వీర బసంతుకు అందించారు. కార్యక్రమంలో రాజారెడ్డి, నారాయణ, గొల్ల కృష్ణయ్య, రవిగౌడ్, జంగుల్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా హన్మంతు

దామరగిద్ద : మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా దామరగిద్దకు చెందిన హన్మంతు ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకుడు బాలనందం, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌లకు ఆయన సోమవారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

పేటకు నేడు ఎంపీ జితేందర్‌రెడ్డి రాక

నారాయణపేట టౌన్ : ఎంపీ జితేందర్‌రెడ్డి మంగళవారం పట్టణానికి రానున్నారని టీఆర్‌ఎస్ నాయకుడు కోట్ల రాజవర్దన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్, శివాజీ నగర్, సుభాష్‌రోడ్, మేయిన్ రోడ్, అశోక్‌నగర్, నగరేశ్వర దేవాలయంలో ప్రతిష్ఠించిన గణనాథులకు ఆయన పూజలు చేస్తారన్నారు.

మినీ ట్యాంక్‌బండ్ కోసం ప్రతిపాదనలు

నారాయణపేట టౌన్ : పట్టణ సమీపంలోని కొండారెడ్డిపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు ప్రతిపాదనలు పంపినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ ఓ ప్రకటనలో తెలిపారు.

పేటకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నారాయణపేట రూరల్ : 69 జీఓను అమలు చేసి ఈప్రాంత రైతాంగానికి సాగునీరందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో నిర్వహించిన మహాదర్నాకు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వెళ్లిన వారిలో అమ్మకోళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి, జైపాల్ రెడ్డి, బొంబాయి, బాలప్ప, పటేల్ శ్రీనివాస్, భైరంకొండ బాలప్ప, కర్నె గోపాల్, జనార్దన్‌గౌడ్, ఫజల్, రాము, బాలు, అడివప్ప ఉన్నారు.

'వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి'

ధన్వాడ : ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి లబ్ధి చేకూర్చాలని, 2019 ఎన్నికల్లో పేట ఎమ్మెల్యే స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవాలని ఆ పార్టీ సమన్వయ కర్త రాజు సూచించారు. మండలంలోని కంసాన్ పల్లిలో సోమవారం నిర్వహించిన బీజేపీ బూత్ లేవల్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో తెలంగాణలో పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీటీసీ మల్లయ్య, మాకం సురేందర్, నారాయణ, మరాఠి అంజయ్య, శివరాజ్, బాలయ్య, మక్తల్ వెంకటేష్, వెంకట్రాములు తదితరులున్నారు.

ఎమ్మెల్సీ కాటేపల్లికి సన్మానం


సన్మాన సభలో మాట్లాడుతున్న కాటేపల్లి జనార్దన్ రెడ్డి

మరికల్ : హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి నియోజకవర్గాల ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డిని మరికల్ మండల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సోమవారం స్థానికంగా బాలుర ఉన్నత పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక మొదటిసారి మరికల్‌కు కాటేపల్లి వచ్చారని, అందుకే సన్మాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కాటేపల్లిని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానన్నారు. 9నెలల పీఆర్సీని 50శాతం చెల్లించేలా సీఎం కేసీఆర్ వద్ద చర్చించి ఒప్పించామన్నారు. అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. తనను ఎమ్మెల్సీగా ఎన్నుకోవడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. విస్తృతంగా ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ శశికళ, సర్పంచ్ లక్ష్మీరామస్వామి, ఎంపీటీసీ వీరన్న, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మురళీధర్‌రెడ్డి, బుచ్చప్ప, రామస్వామి పాల్గొన్నారు.

'గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా'

కోయిలకొండ రూరల్ : మండలంలోని వింజమూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని సర్పంచ్ మన్నెమ్మ రాములు అన్నారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామానికి మంజూరైన 14వ ఆర్థిక నిధులతో డ్రైనేజీ కాల్వలను రూ.10లక్షలతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అదేవిధంగా కల్వకుంట తండాలో పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. గ్రామ పరిధిలో ఉన్న మిగతా తండాల్లోనూ సీసీ రోడ్లకు త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. వచ్చే నిధులను గ్రామాభివృద్ధికే ఖర్చు చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు నిరంజన్ రెడ్డి, హన్మంతురెడ్డి, రాజేందర్‌రెడ్డి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేటలో సీఆర్పీఎఫ్, పోలీసుల కవాతు

నారాయణపేట టౌన్ : వినాయక నిమజ్జనం, బక్రీద్ పండుగల దృష్ట్యా నారాయణపేట పట్టణంలో సోమవారం ప్రత్యేక బలగాలు సీఆర్పీఎఫ్, పోలీసులు పట్టణ పురవీధుల గుండా కవాతు నిర్వహించారు. అంతకుముందు ఆ ర్యాలీని డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రజల్లో మనోధైర్యాన్ని నింపేందుకు పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	అర్జున్ రెడ్డి
మహేశ్వరి	ఆనందో బ్రహ్మ
బాబా 70 ఎంఎం	జయ జానకి నాయక
బాబా 35 ఎంఎం	ఫిదా

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	60
పాలకూర	40	బీర్నీస్	60
క్యాబేజీ	40	క్యారెట్	60
వంకాయ	50	చౌళకాయ	40

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,100
కిలో వెండి	రూ.40,300

ధన్వాడ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9000101469
ఎంపీడీఓ	8008901054
ఈఓపీఆర్డీ	8008366944
ఈజీఎస్ ఏపీఓ	7095503884
పంచాయతీ రాజ్ ఏఈ	9441278959
పశు వైద్యఅధికారి	9676135476
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660182
ట్రాన్స్‌కో ఏఈ	9440813466
ఎంఈఓ	9885583716
ఏపీఎం	8790990519
వైద్యఅధికారి	9966699774

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690



జనరల్ ఆసుపత్రి

ఆరోగ్య స్థితి డీలా..

- ఇప్పటికీ వైద్యవిధాన పరిషత్ పరిధిలోనే కొనసాగింపు
- డీఎంఈ పరిధిలోకి రాని జనరల్ ఆసుపత్రి
- ఏడాది గడుస్తున్నా ఒక్కపైసా విడుదల కాని వైనం
- టెరిషరీ కేర్‌కు తగినట్లుగా లేని మందులు, సౌకర్యాలు
- పరిపాలన, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న జిల్లా ఆసుపత్రి

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): మెడికల్ కళాశాల రావడంతో జిల్లా ఆసుపత్రి జనరల్ ఆసుపత్రిగా మారిందని, వైద్యసేవకు ఆటంకం ఉండదని, మెరుగైన వైద్యం పేదలకు అందుతుందని భావించినా క్షేత్రస్థాయిలో అందుకనుగుణంగా పరిస్థితులు కనిపించడం లేదు. పేరుకు మాత్రం ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ల పేరిట పెద్దపెద్ద డాక్టర్లు వచ్చేశారు. జనరల్ ఆసుపత్రిగా మారినా వాస్తవానికి ఇంకా వైద్య విధాన పరిషత్ లోనే కొనసాగుతోంది. ఉద్యోగుల విభజన, రికార్డుల అప్పగింతల కార్యక్రమం పూర్తయినా అధికారికంగా డీఎంఈ, వైద్యవిధాన పరిషత్ కమిషనర్‌ల నడుమ కొట్టుమిట్టాడుతోంది. దీంతో ఏడాది కావస్తున్నా ఒక్కపైసా కూడా జనరల్ ఆసుపత్రి పేరుమీద బడ్జెట్ విడుదల కాలేదు. వైద్యవిధాన పరిషత్ ద్వారా వస్తున్న నిధులతోనే నెట్టుకొస్తున్నారు. సెకండరీ కేర్‌గా ఉన్న ఆసుపత్రి టెరిషరీ కేర్‌గా మారినప్పటికీ అందుకు తగినట్లుగా మందులు, రోగులకు సౌకర్యాల్లేవు. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం అందించడం సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఒకవైపు డీఎంఈ నుంచి నిధులు రాక, మరోవైపు వైద్యవిధాన పరిషత్ కమిషనర్ నుంచి కూడా సరిపడా బడ్జెట్ రాకపోవడంతో అయోమయ పరిస్థితి నెలకొంది. డీఎంఈ, కమిషనర్‌లు సమావేశమై విభజన ప్రక్రియను వేగవంతం చేస్తే తప్ప పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదు.

జిల్లా ఆసుపత్రిగానే కొనసాగింపు..

భౌతికంగా జిల్లా ఆసుపత్రి జనరల్ ఆసుపత్రిగా మారింది. జిల్లా ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది డాక్టర్లు, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించారు. ప్రస్తుతం పారామెడికల్ సిబ్బంది మాత్రమే పనిచేస్తోంది. రికార్డులు, రిజిస్టర్లు, విభాగాలు, వార్డులు అన్నింటిలో మార్పులు చేశారు. జిల్లా ఆసుపత్రి పేరుకూడా చెరిపేసి జనరల్ ఆసుపత్రి అని రాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నా అధికారికంగా ఇంకా వైద్యవిధాన పరిషత్ పరిధిలోనే ఆసుపత్రి కొనసాగుతోంది. డీఎంఈ పరిధిలోకి ఇంకా రాలేదు. జిల్లా ఆసుపత్రిలో ఉన్న 250 పడకలకు సంబంధించిన వసతులు, సౌకర్యాలు మాత్రమే ఉన్నాయి. జనరల్ ఆసుపత్రికి కావలసిన ఒక్కటి కూడా అమలు కావడం లేదు. వాస్తవానికి విభజన ప్రక్రియ అంతా పూర్తిచేసి ఫైల్‌ను సిద్ధంగా ఉంచినా డీఎంఈ, వైద్యవిధాన పరిషత్ కమిషనర్లు సంతకాలు చేసుకొని అప్పగింతలు చేసుకోవాలి. కాని రాష్ట్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా జనరల్ ఆసుపత్రిలో ఆర్థిక, పరిపాలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

పైసా కూడా విడుదల కాని వైనం

జనరల్ ఆసుపత్రిగా మారిన తర్వాత బడ్జెట్ వ్యవహారంలో పూర్తిగా మార్పులు జరుగుతాయి. జిల్లా ఆసుపత్రి సెకండరీ కేర్‌గా ఉండడంతో అందుకు కావలసిన నిధులు మాత్రమే వస్తాయి. ప్రస్తుతం జనరల్ ఆసుపత్రి టెరిషరీ కేర్‌గా మారడంతో నిధులు కూడా రెట్టింపవుతాయి. గతంలో జిల్లా ఆసుపత్రికి ఏడాదికి అన్నింటికి కలిపి దాదాపు రూ. 4 నుంచి రూ. 6 కోట్ల వరకు బడ్జెట్ అవుతుండేది. కాని జనరల్ ఆసుపత్రి కావడంతో అంతకు రెండింతలు పెరిగి దాదాపు రూ. 12 నుంచి రూ. 14 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. అయితే జనరల్ ఆసుపత్రిగా మారి ఏడాది కావస్తున్నా ఒక్కపైసా కూడా జనరల్ ఆసుపత్రి పేరుమీద విడుదల కాలేదు. వైద్యవిధాన పరిషత్ ద్వారానే మందులు, ఇతర పరికరాలు వస్తున్నాయి. హెచ్‌డీఎస్‌లో ఉన్న కొంత డబ్బుతోనే నిర్వహణ ఖర్చు లు చూసుకుంటున్నారు. వాస్తవానికి జనరల్ ఆసుపత్రిగా మారడంతో రోగుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. అందుకు తగినట్లుగా బడ్జెట్ కూడా ఉంటేనే సరైన వైద్యసేవలందించేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటికీ విభజన ప్రక్రియ పూర్తికాకపోవడంతో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

టెరిషరీ కేర్‌కు తగినట్లుగా లేని మందులు, సౌకర్యాలు

గతంలో జిల్లా ఆసుపత్రి సెకండరీ కేర్‌గా ఉండడంతో ప్రతిరోజు 600 నుంచి 700 వరకు ఓపీ రోగులు వస్తుండేవారు. అందుకు తగినట్లుగానే ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు, విడుదలవుతుండేది. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రి జనరల్ ఆసుపత్రి టెరిషరీ కేర్‌గా మారడంతో రోగుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ప్రతి రోజు 800 నుంచి 1000 మంది వరకు వస్తున్నారు. ఇన్ పేషెంట్లు కూడా దాదాపు 400 వరకు ఉంటున్నారు. వచ్చే రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడంతో పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి. అన్ని సౌకర్యాలు కూడా కల్పించాలి. కాని టెరిషరీ కేర్‌కు తగిన విధంగా మందుల్లేవు. సౌకర్యాలు కూడా అంతంతే. ప్రధానంగా 118మంది డాక్టర్లు, వైద్యసిబ్బంది ఖాళీలున్నాయి. వాటిలో 54 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేశారు. మిగతా విభాగాలన్నీ డాక్టర్లు, వైద్య సిబ్బంది లేక ఖాళీగా ఉన్నాయి. మందుల పరిస్థితీ అలాగే ఉంది. సాధారణ మందులు మాత్రమే దొరుకుతున్నాయి. సెకియాట్రిక్, డెర్మటాలజీ, ఆర్థో, ఈఎన్‌టీ, ఆప్తాల్మిక్, ఇతర స్పెషాలిటీకి సంబంధించిన మందుల్లేవు. వాటిని రోగులు బయట కొనాల్సివస్తోంది. అదేవిధంగా సిటి స్కాన్ , ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలు కొంతవరకు మాత్రమే అందుతు న్నాయి. ఎంఆర్ఐ సేవల ఊసే లేదు. ఆపరేషన్ థియేటర్ కూడా చిన్నదిగా ఉండడంతోపాటు కొన్నేళ్ల క్రితం నాటి పరికరాలు ఉన్నాయి.

ఆర్థిక, పరిపాలన ఇబ్బందులతో సతమతం

జనరల్ ఆసుపత్రి బదిలీ ప్రక్రియ పెండింగ్‌లో ఉండడంతో ఆర్థిక, పరిపాలన ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా ఆసుపత్రి నిర్వహణ భారంగా మారింది. హెచ్‌డీఎస్‌లో నిధుల కొరత ఉంది. అందులో నుంచే కొంతమంది సిబ్బందికి వేతనాలు ఇస్తున్నారు. అంతేకాకుండా అత్యవసర మందులు కూడా కొనుగోలు చేస్తున్నారు. దీంతో హెచ్‌డీఎస్ నిధులు కూడా ఖాళీ అయ్యాయి. ఐసీయూ, ఎస్ఎన్‌సీయూ, ఇతర అత్యవసర విభాగాలకు కావలసిన మందులు, సర్జికల్ సామగ్రి కొనుగోలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైద్యవిధాన పరిషత్ పరిదిలోనే ఆసుపత్రి ఉండడంతో అందుకు తగినట్లుగానే సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి మందులు సరఫరా అవుతున్నాయి అయితే ఆ కోటా కూడా పూర్తయింది. ప్రస్తుతం మందులు కొనిచ్చే పరిస్థితి కూడా లేదు. ఏం చేయాలో ఆసుపత్రి అధికారులకు దిక్కుతోచడంలేదు. అదేవిధంగా పరిపాలన ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయి. ఆసుపత్రి విభజన జరిగితేనే కొన్ని పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. జనరల్ ఆసుపత్రికి సంబంధించి ఏడాదికి రూ. 14.52 కోట్లు అవసరం అవుతుందని ప్రతిపాదనలు కూడా పంపారు. మొత్తంగా విభజన ప్రక్రియ పూర్తయితేనే ఆసుపత్రి అభివృద్ధి జరిగే అవకాశం ఉంది.

పత్తి రైతులకు గుర్తింపు కార్డులు

- పెరిగిన విస్తీర్ణంతో కేంద్రం నిర్ణయం
- జోగుళాంబ గద్వాల జిల్లాలో 93,717 ఎకరాల్లో సాగు
- దిగుబడి అంచనా 14.05లక్షల క్వింటాళ్ళు
- పెరిగిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 4,320
- గత ఏడాది కన్నా పెరిగిన సాగు విస్తీర్ణం
- తగ్గిన మిరప, కంది సాగు

గద్వాల: ఈ ఖరీఫ్‌లో దేశ వ్యాప్తంగా రైతాంగం పత్తిని సాధారణ విస్తీర్ణం కన్నా రెండురెట్లు ఎక్కువగా సాగు చేశారని కేంద్రానికి నివేదికలు అందాయి. దీంతో అప్రమత్తమైన కేంద్రం గత ఏడాది మిరపను సాగు చేసిన రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుంచే పత్తి దిగుబడులపై ఓ అంచనాకు వచ్చింది, పత్తిని సాగు చేస్తున్న రైతుల వివరాలను తెలుసుకునేందుకుగాను వారికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. పత్తి పండించిన అసలు రైతులు ఎవరో, దళారులు ఎవరో తెలుసునేందుకు కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఆదేశాలు అందాయి. కేంద్రం ఆదేశాలు అందుకున్న రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డుల ద్వారా పత్తి రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసేందుకు కార్యచరణను రూపొందించుకోవాలని ఆయా జిల్లాల మార్కెటింగ్ అధికారులకు సూచించింది. ఈ కార్డుల్లో పొందుపరిచిన సమాచారం ప్రకారం రైతులు తాము పండించిన పత్తి దిగుబడులను మార్కెట్‌కు తీసుకుని రావాల్సి ఉంటుంది. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ఏయే గ్రామాల్లో ఏయే రైతులు పత్తిని సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో సాగు చేశారన్న పూర్తి సమాచారం అందుబాటులో ఉంది. దిగుబడి అంచనా వివరాలు కూడా అందుబాటులో ఉంటాయి కాబట్టి, మధ్య దళారులు రైతుల అవతారం ఎత్తి పత్తిని మార్కెట్లోకి తీసుకొచ్చే అవకాశాలకు చెక్ పెట్టడానికి ఈ గుర్తింపు కార్డులు పనికి వస్తాయి. ఇటీవల జరిగిన రైతు సమగ్ర సర్వే ప్రకారం రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరింది. ఏ జిల్లాలో ఎంతమంది పత్తి రైతులున్నారు, ఎంత మేరకు సాగు చేస్తున్నారు, సాగు విస్తీర్ణం ఎంత, మార్కెట్‌కు తెచ్చే పంట ఎంత ఉంటుంది, అన్న వివరాలను జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సేకరించే పనిలో ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలో 93,717 ఎకరాల్లో పత్తిని సాగు చేశారని అధికారులు లెక్కలు వేశారు. ఎకరాకు 15 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందని అంచనా వేసిన అధికారులు 14.05 లక్షల క్వింటాళ్ళు దిగుబడి వస్తుందని లెక్కలు వేశారు. సమగ్ర సర్వే ప్రకారం జిల్లాలో 1,58,954 మంది రైతులుండగా, ఇందులో సుమారు లక్ష మంది రైతులు పత్తిని సాగు చేసి ఉంటారని అంచనా వేస్తున్నారు.

పత్తి పంట



పత్తి పంట ఎందుకు..?

అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ఎగుమతులకు అనుకూలమైన పరిస్థితులు లేవని, ఈ కారణంగా రైతులు పత్తి సాగును తగ్గించాలని గత ఏడాది గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మన వ్యవసాయం-మన తెలంగాణ కార్యక్రమంలో ప్రధానంగా పత్తి సాగు గురించే ఎక్కువగా ప్రచారం చేశారు. ఓ పక్క ప్రభుత్వం ప్రచారం మరో పక్క వ్యవసాయ అధికారుల సూచనలతో రైతులు పత్తికి బదులుగా కందులు, మిరప, ఇతర పంటలను సాగు చేశారు. దిగుబడి బాగానే వచ్చింది. అయితే మార్కెట్లో ధరలు పడిపోవడంతో రైతులు భారీగా మూల్యంచెల్లించుకోవాల్సి వచ్చింది. ఇది నాణేనికి ఓ వైపు మాత్రమే... మరో వైపు... తాను ఒ కటి తలిస్తే దైవం మరోటి తలిచినట్లుగా తయారైంది పరిస్థితి, గత ఏడాది ఏ పంటనైతే సాగు చేయవద్దని ప్రభుత్వం కాళ్ళకు బలపాలు కట్టుకుని ప్రచారం చేసిందో అదే పంటకు రికార్డు స్థాయిలో ధరలు లభించాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు సైతం పంట ఉత్పత్తులు రాలేనంతగా ధరలు లభించడంతో రైతుల మోముల్లో ఆనందం తాండవించింది, ప్రభుత్వం మాటలు నమ్మి పత్తికి బదులుగా మిరప, కంది సాగు చేసిన రైతులకు కన్నీళ్ళే మిగిలాయి. రికార్డు స్థాయిలో దిగుబడి వచ్చినా ధరలు కూడా అదే స్థాయిలో పతనం కావడంతో రైతులు పంట పెట్టుబడులుకూడా దక్కించుకోలేక పాయారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకున్న రైతులు ఈ సీజన్‌లో పత్తిని సాగుచేసేందుకు మొగ్గు చూపారు. గత ఏడాది పత్తి క్వింటాల్ ధర రూ. 4160 ఉండగా ఈ ఏడాది రూ.160లు పెరిగి రూ. 4320లకు చేరింది. బహిరంగ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ. 7వేల వరకు చేరింది, గద్వాల మార్కెట్‌లో అత్యధిక ధర క్వింటాల్‌కు రూ. 6300 వరకు దక్కింది. ఈ కారణంగానే రైతులు పత్తిని సాగు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల పత్తి పంటకు గులాబి రంగు పురుగు సోకడంతో దిగుబడి తగ్గ వచ్చని రైతులు అంచనా వేస్తుండగా, వ్యవసాయ శాఖ మాత్రం వాతావరణంలో మార్పుల వల్ల ఇలా అవుతోందని, దిగుబడి సమయానికి అంతా సర్దుకుంటుందని అభిప్రాయపడుతోంది.

ప్రాచీన భాష తెలుగు..



భాషల్లోకెల్లా ప్రాచీనమైనది తెలుగు భాష. దేశంలో ఎక్కువ మంది మాట్లాడే ది తెలుగే. ఈ భాష గ్రంథాలు ప్రపంచ దేశాల్లో ఉన్నాయి. రామాయణం, మహాభారథంలాంటివి తెలుగుభాష తియ్యదనాన్ని పద్యరూపం, గేయరూపంలో, రాగయుక్తంగా చేప్పడానికి అనువైనది. ప్రాశ్యాత్య వ్యామోహంలో పడి తెలుగు భాషను చిన్న చూపు చూడటం దురదృష్టకరం.

- ఈర్లదిన్నె రంగారెడ్డి, రిటైర్డు తెలుగు అధ్యాపకుడు, పెబ్బేరు

మాతృభాషను కాపాడుకోవాలి..



మన మాతృభాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాల విద్య,కార్యాలయ సంబంధిత పనులన్నీ తెలుగులోనే జరగాలి. తెలుగు మాధ్యమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలి. తెలుగు భాషా, మాతృ భాషా దినోత్సవాల సందర్భంగా తెలుగు భాషా సంబంధిత పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రకటించాలి. తల్లిపాల వంటి తెలుగు భాషను రక్షించుకోవడం మనచేతిలోనే ఉంది.

- డాక్టర్ భైరోజు శ్యాంసుందర్, తెలుగు పండితుడు, గోవర్ధనగిరి

తెలుగుభాషనే ఉపయోగించాలి..



రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన వ్యవహారాల్లో తెలుగు భాషనే విధిగా ఉపయోగించాలి. తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు శుభపరిణామం. ఒక్క రోజే దినోత్సవాన్ని జరుపుకొని మర్చిపోవడం పరిపాటిగా వస్తుంది. కిందిస్థాయి నుంచి పాలనా వ్యవహారాల్లో తెలుగు భాషను ఉపయోగించి తెలుగులోనే దరఖాస్తులు తీసుకునేలా చూడాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ సెంటర్‌లలో ప్రత్యేక బుక్కులను అందజేసి తెలుగు భాష వ్యాప్తికి కృషి చేయాలి.

- డాక్టర్ ఎం. రాములు, రచయిత, చరిత్ర పరిశోధకుడు, ఆత్మకూర్





దేశ భాషలందు తెలుగు లెస్స

తెలుగు భాష తియ్యదనం.. తెలుగు భాష కమ్మదనం.. తెలుసుకున్న వారికి తెలుగే ఒక మూలధనం.. ఇది ఓ సినీ రచయిత తెలుగు భాష ప్రాధాన్యం గురించి వివరిస్తూ రాసిన పాట. అలాగే దేశ భాషలందు తెలుగు లెస్స, తేనెలొలుకు భాష తెలుగు భాష అంటూ ఎందరో కవులు తెలుగు భాష ప్రత్యేకతను చాటారు. ప్రజల భాషకు పట్టంకట్టిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి. ఈయన జన్మదినాన్ని తెలుగుభాషా దినోత్సవంగా ప్రభుత్వం గుర్తించింది. ప్రతి ఏడాది తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటాం కానీ దాని అభివృద్ధికి ఎంతమంది కృషి చేస్తున్నారంటే వేళ్ల మీద చెప్పవచ్చు. అంతెందుకు భాషాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాల్సిన పాలకులు సైతం పెడచెవిన పెడుతున్నారు. ప్రభుత్వ కార్యాలా యాలు, ఇతర కార్యక్రమాల్లో దస్త్రాలు, దరఖాస్తులను ఆంగ్లంలో ముద్రిస్తున్నారు. పక్కరాష్ట్రం తమిళనాడులో తమిళం భాషకు ఇచ్చిన ప్రాధాన్యం తెలుగు రాష్ట్రాల్లో పాలకులు ఇవ్వకపోవడం శోచనీయం. తప్పనిసరిగా భాషాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రతత్యేక కథనం..

తెలుగు భాషకు ప్రాధాన్యం ఇవ్వాలి



ప్రభుత్వ కార్యాలయం ద్వారా వచ్చే ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఉండాలి. ప్రాథమిక స్థాయిలోనే తెలుగు భాషను తప్పనిసరి చేయాలి. ప్రభుత్వం తెలుగు భాషకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి తమిళనాడు తరహాలో అన్ని వనరులు కల్పించాలి. ఉద్యోగాల ఎంపికలో.. మరే ఇతర విభాగాల్లో అయినా తెలుగు ఉన్న వారికే ప్రాధాన్యతనివ్వాలి. తెలుగు భాష సంఘం ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే సమావేశాల్లో తెలుగులోనే విషయాలను తెలియజెప్పేలా చర్యలు తీసుకోవాలి.

- టి.మద్దిలేటి, పెద్దకొత్తపల్లి తెలుగు అధ్యాపకుడు

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి



చైనా, జపాన్ తరహాలో తెలుగు భాషలో మనం సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసుకోవాలి. ప్రాథమిక స్థాయిలోనే తెలుగును తప్పనిసరి చేయాలి. ఆంగ్లభాష బోధించినప్పటికీ తెలుగు రాయడం, చదవడం కోసం విద్యాలయాల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించి ప్రోత్సహించాలి. భాషాభిమానం అందరిలో కలిగేలా తెలుగు భాషను అభివృద్ధి చేసి అన్ని వేదికల్లో తెలుగు వారు తెలుగు మాట్లాడేలా ఉత్తర్వులు ఇవ్వాలి.

- మల్లికార్జున్, సహ ఆచార్యుడు

మాండలికాలను అభివృద్ధి పరిస్తే బాషాభివృద్ధి..



తెలుగుభాషలో పదుల సంఖ్యలో ఉన్న మాండలికాలను తగిన రీతిలో అభివృద్ధి పరచినపుడే భాషాభివృద్ధి సాధ్యం. వ్యవహారిక భాషకు పట్టం కట్టిన మహనీయుడు గిడుగు రామమూర్తి. ఈయన జన్మదినం సందర్భంగా జరుపుకునే తెలుగు భాషా దినోత్సవానికి సార్ధకత కల్పించాలి. భాష పై పట్టు లభించాలంటే ప్రాథమిక స్థాయిలో సాగే విద్యాబోధనలో తెలుగులోనే సాగాలి.

- అంబటి భానుప్రకాష్, తెలుగు ఉపాధ్యాయుడు, గద్వాల



విద్యాభ్యాసం విధిగా తెలుగులోనే సాగాలి



ఆంగ్లభాషపై ఉన్న మమకారంతో మాతృభాష నిరాదరణకు గురికాకుండా ప్రాథమిక విద్యను పూర్తిగా తెలుగులోనే సాగించాలి. శతకాలు, పద్యాలు కనుమరుగు కాకుండా చూడాలి. పద్యాలు వల్లెవేయడం వల్ల విద్యార్థుల్లో భాషపై ఆసక్తి పెరగడమే కాక భాషాభివృద్ధికి దోహదం చేస్తుంది. విద్యార్థుల్లో ఉచ్చారణ, లేఖన దోషాలు లేకుండా ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకున్నప్పుడే భాషకు ఉన్న మాదుర్యం విద్యార్థులకు వంటపడుతుంది.

- హరినాగభూషణం, తెలుగు ఉపన్యాసకుడు, గద్వాల

పాలన మాతృభాషలో సాగితేనే..



ప్రజల భాషకే పట్టంకట్టిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి. ఈయన జన్మదినం సందర్భంగా జరుపుకునే భాషాభివృద్ధి పాలన మాతృభాషలో సాగితేనే సాధ్యపడుతుంది. అభివృద్ధి చెందిన చైనా, జపాన్ వంటి దేశాలు పరిపాలన తమ భాషలో సాగిస్తుండగా మన తెలుగురాష్ట్రాల్లో మాత్రం పాలనలో పూర్తి స్థాయిలో తెలుగు అమలుకాకపోవడం భాషాభివృద్ధికి ఆటంకంగా మారింది. పరభాషపై వ్యామోహం పెంచుకోకుండా మాతృభాషలో ఉన్న మమకారాన్ని విద్యార్థులకు విడమరిస్తేనే భాష పై అభిమానం పెరుగుతుంది.

- కె. రాంమోహన్, విశ్రాంత తెలుగు అధ్యాపకుడు, గద్వాల



శ్రీ బాలాజీ దేవస్థాన మాజీ చైర్మన్ మృతి



అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థాన మాజీ చైర్మన్ కాకర్లపూడి రాజేశ్వరరావు (85) సోమవారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పటల్‌లో తుదిశ్వాస విడిచారు. ఈయన స్వగ్రామం రాజాపురం. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. రాజాపురంలోని రామాలయం, నామవరం లోని శివాలయాలను నిర్మించారు. మండల ప్రజల మనసులలో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకొన్న రాజేశ్వరరావు గారి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకొన్నాయి. హైదరాబాద్‌లో ఆయన పార్థీవ దేహానికి మాజీమంత్రి వర్యులు జలగంప్రసాదరావు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంగళవారం రాజాపురంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

వైద్యశిబిరం విజయవంతం



అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా సోమవారం నాడు మండల కేంద్రంలో ఐ.డి.యస్.పి, డి.యస్.ఓ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో అనారోగ్యంతో వచ్చిన వారికి రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన మందులను అందజేశారు. పారిశుద్యం, దోమలవల్ల విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై రోగులకుసూచనలు ఇచ్చారు. ఇకపై ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది మండలంలోని ప్రతీ గ్రామంలో వైద్యశిబిరాలు నిర్వహిస్తారని, అనారోగ్యంతోబాధపడేవారు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఈ శిబిరంలో యర్రగుంట ప్రాధమిక వైద్యశాల డాక్టర్ శ్రీస్వాతి,కీటక జనిత వ్యాధుల జిల్లా కో ఆర్డినేటర్ తిరుపతి, మలేరి యా అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, యర్రగుంట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనాధ బాలికను ఐసిడిఎస్‌కు అప్పగింత

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

అనాధ మైనర్ బాలికను స్థానికుల ఆధ్వర్యంలో ఐసిడిఎస్‌కు అప్పగించిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేట మండలం మారప్పగూడెంకు చెందిన కుర్సం శిరీష అనే మైనర్ బాలికకు మూడేళ్ళ క్రితం తల్లిదండ్రులు చేనిపోయారు. ఈ నేపధ్యంలో ఆ బాలికను పెంచుకుంటానని తీసుకువెళ్ళిన అదే మండలం లంకాలపల్లికి చెందిన వ్యక్తి నిత్యం వేధింపులకు గురిచేయడంతో పాటు సోమవారం ఉదయం మండలపల్లి సెంటర్‌లో బాలికకు రూ.100ఇచ్చి వదిలివెళ్ళిపోయినట్లు సమాచారం. ఈ మేరకు అశ్వారావుపేట వైపు వస్తున్న ఆటోను ఎక్కిన బాలిక ఏడుస్తూ స్థానికులకు కనిపించడంతో స్థానిక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆ బాలికను ఐసిడిఎస్‌కు అప్పగించారు.



గోతులు తీసి వదిలేశారు

ఇబ్బందులు పడుతున్న స్థానికులు -చోద్యం చూస్తున్న యంత్రాంగం

దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల కేంద్రం దమ్మపేటలో రహదారి విస్తరణలో భాగంగా ప్రభుత్వం కోట్లాదిరూపాయల వ్యయంతో నిర్మాణాలు చేపట్టింది. దాదాపు రూ.6.50కోట్ల వ్యయంతో చేపట్టిన రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా, అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ ఉండటంతో మండల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పటికి సంబంధిత అధికార యంత్రాంగం కళ్ళప్పగించి చూస్తున్నారే తప్పా పట్టించుకోవడం లేదని విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి. మండలపల్లి క్రాస్‌రోడ్డు నుండి దమ్మపేట గ్రామ శివారు వరకూ దాదాపు 55 అడుగుల మేర విస్తరణ మేర రహదారి వేశారు. అయితే రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన



డ్రైనేజీలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి పక్కన గల డ్రైనేజీతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రధాన సెంటర్‌లో ముఖ్యంగా డ్రైనేజీల కోసం గోతులు తీసి వదిలేయడంతో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో పాదచారులకు, వాహన దారులకు తీవ్ర దుర్గంధం వెదజల్లడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ డ్రైనేజీపై అధికారులు, గుత్తేదారులు తూరులు అమర్చక పోవడంతో గాలికి కొట్టుకు వచ్చిన చెత్తాచెదారం, సమీప దుకాణ దారులు పడేసిన వ్యర్థాలతో చెత్తాచెదారం పేరుకుపోయి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. దీని ప్రభావంతో దోమలు విజ్రుంభించి సమీప ప్రజలకు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంది. గోతులు తీసి ప్రత్యామ్నా య చర్యలు చేపట్టక పోవడంతో సినిమాహాల్ వీధిలోకి వెళ్ళే వాసులు పలు ఇబ్బందులకు గురౌతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగా యుద్ధప్రాతిప్రదికన చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజలు

కార్పొరేట్‌కు ధీటుగా నేడు విద్యా సదుపాయాలు

దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు కార్పొరేట్‌విద్యకు ధీటుగా గురుకులాలు, ఆశ్రమాల ద్వారా ప్రభుత్వ విద్యను అందించడం జరుగుతుందని టిఆర్‌ఎస్‌వి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ గడిదెల నవీన్ పేర్కొన్నారు. దమ్మపేటలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ఎన్నో సంస్కరణలు, ఎన్నో కోట్లను వెచ్చించి పలు పథకాలను రూపొందించారని అన్నారు. ఇందులో ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు నేడు సన్నబియ్యంతో భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ప్రతీ నియోజకవర్గంలో గురుకులాల ఏర్పాటు చేసిందని తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెడుతున్న, అనుసరిస్తున్న సంక్షేమ పథకాలను టిఆర్‌ఎస్‌వి నాయకులు ప్రతీ ఒక్కరికి తెలియపర్చాలని, పార్టీ అభ్యున్నతికి కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్, దమ్మపేట మండల అధ్యక్షులు పానుగంటి మణికంఠ, శ్రీకాంత్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాశుపత సంపుటిత రుద్రహోమం



అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీగణపతి ఆలయ 29వ గణపతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గణపతి మాలధారులతో వేద పురోహితులు యాగశాలలో సోమవారం అపమృత దోష పరిహార్థం అమృత పాశుపత సంపుటిత రుద్ర హోమంను ఘనంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు తిలకించి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఆసుపాకలో వైద్య శిబిరం

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో సోమవారం వినాయకపురం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, 104 సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 64మందిని పరీక్షలు జరిపి అందులో నలుగురు జ్వర పీడితులను గుర్తించి రక్తనమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, శ్రీను, రవి, విజయ్‌రెడ్డి, కనకదుర్గ, మధు, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం పట్టివేత



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

అక్రమంగా వాహనంలో నల్లబెల్లంను తరలిస్తుండగా సమాచారం అందుకున్న స్థానిక ఎక్సైజ్ సిబ్బంది దాడిచేసి పట్టుకున్న సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని బచ్చువారిగూడెం వద్ద మినీవ్యాన్‌లో 2వేల కేజీల నల్లబెల్లం, 100కేజీల అల్లంను తరలిస్తుండగా సిఐ ఇందుమతి ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న సరుకును, వాహనాన్ని, సరఫరా చేస్తున్న వారిని స్థానిక కార్యాలయంకు తరలించారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి వెంకటేశ్వరావు, తులశయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

1న సామూహిక సెలవులు

దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త

కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించ తలపెట్టిన ఉ పాధ్యాయుల సామూహిక సెలువును విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు సోమవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సిపిఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న అందరూ సామూహిక సెలువులు ప్రకటించాలని కోరారు. ఈ మేరకు పలువురు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజికె మూర్తి, వి రాంజి, పి శ్రీనివాస్, శ్రీరామమూర్తి, రవీందర్, నాగేందర్, కుమార్, మోహన్‌రావు, ఆదినారాయణ, జి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లబ్దిదారుల ఎంపికకు గ్రామ సభలు

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఎస్సీ కార్పొరేషన్ రుణ లబ్దిదారుల ఎంపికకై నేటి నుండి మండల వ్యాప్తంగా అన్ని పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ శ్రీలలిత పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాలకై దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులను గ్రామాల వారీగా పరిశీలించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం 9గంటలకు అచ్యుతాపురం, 10.30కి ఊట్లపల్లి, 11.30కి కొత్తమామిళ్ళవారిగూడెం, 12.30కి తిరుమలకుంట, 1.30కి ఆసుపాక, 2.30కి నారాయణపురం, 3.30కి గుమ్మడవల్లిలో గ్రామసభలు జరుగుతాయని తెలిపారు.

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్ల అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/ 10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / $మీటర్^2$
డి) ఆంపియర్ - $మీటర్^2$

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
